సమావేశము – VIII
వాల్యూము – 1
నెం. 1

వెల : రూ. 17-50
27 అక్టోబరు, 2017
శుక్రవారం,
(శక సం. 1939,
కార్తీక – 7)

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

విషయ సూచిక

| | | | |
|---|---|---|---|
| I. | ప్రశ్నోత్తరాలు | ... | 1 |
| II. | సభా కార్యక్రమం : ప్రత్యేక ప్రస్తావన | ... | 21 |
| III. | సభా సమక్షంలో ఉంచబడిన పత్రాలు | ... | 21 |
| IV. | సభా సమక్షంలో పెట్టబడిన పత్రాలు | ... | 22 |
| V. | సభా కార్యక్రమం : వాయిదా తీర్మాన తిరస్కరణ | ... | 22 |

# తెలంగాణ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| ఛైర్మన్ | : | శ్రీ కె. స్వామిగౌడ్ |
| డిప్యూటీ ఛైర్మన్ | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| కార్యదర్శి | : | డా. వి. నరసింహాచార్యులు |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీమతి వి.ఎస్. ప్రసన్నకుమారి |
| | | శ్రీ బి. కమలాకర్ |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీమతి యస్. నాగమణి |

# తెలంగాణ శాసన పరిషత్తు కార్యకలాపాలు

## అధికార నివేదిక

## (ఎనిమిదవ సమావేశము – మొదటి రోజు)

## శుక్రవారం, అక్టోబరు 27, 2017

(సభ ఉ. గం. 10.00 లకు జాతీయ గీతాలాపనతో ప్రారంభమైనది)

(గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

**మిస్టర్ ఛైర్మన్ :–** గౌరవ సభ్యులందరికీ బక్రీద్, దసరా, దీపావళి శుభాకాంక్షలు. ఇప్పుడు ప్రశ్నోత్తరాల సమయం, ఒకటవ ప్రశ్న, ప్రశ్న నెం.2203 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడమైంది.

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (మైకు లేకుండా) (శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ఇది పెద్దల సభ కాబట్టి, దయచేసి ముందుగా మేము మాట్లాడడానికి మాకు 20 నిమిషాలు సమయం ఇవ్వండి.

**మిస్టర్ ఛైర్మన్:–** నిన్న బిఏసిలో ఏదైతే నిర్ణయం జరిగిందో, ఆ నిర్ణయం మేరకు సభ్యులందరు కూడా సహకరించాలని కోరుతున్నాను.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా)(శాసనసభ నియోజకవర్గం):–** అధ్యక్షా, ఈ సభలో ఒకే ఒక మహిళా సభ్యురాలు ఉన్నారు. ఆమె శ్రీమతి ఆకుల లలిత.....

**మిస్టర్ ఛైర్మన్:–** ఆ విషయాలన్ని తప్పకుండా మాట్లాడుదాం, దయచేసి సహకరించండి. ప్రశ్న నెం.2203(2).

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా):–** అధ్యక్షా, మీరు మా రెస్క్యూకి రావాలి. రైతు సమస్యల మీద ఛలో అసెంబ్లీ పిలుపు ఇచ్చిన తరువాత అక్రమ అరెస్టులు విపరీతంగా చేశారు. అందులో భాగంగా రాయదుర్గం ఎస్సై రాత్రి గం.10.30లకు ఒక మహిళా ఎమ్మెల్సీ దగ్గరకు వెళ్లి ఆమెను అరెస్టు చేయడం జరిగింది. ఆయన ఏ అధికారంతో ఆమెను అరెస్టు చేయడం జరిగింది? అది చాలా అన్యాయం.

(గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు తదితరులు...... ఏం అన్యాయం చేశారు........, ఏం అన్యాయం చేశారు అని అనసాగారు.)

(అంతరాయం)

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, మాకు ఈ విషయాన్ని లేవనెత్తే హక్కు ఉంది. వారు, మీరు కూర్చోండి....., మీరు కూర్చోండి......... అనడం ఏమిటి అధ్యక్షా.....

**మిస్టర్ ఛైర్మన్:–** మీ నాయకుడు ఆ విషయాన్ని ప్రస్తావించారు. మీరు కూర్చోండి ( సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారిని ఉద్దేశించి).

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ (మైకు లేకుండా):–** ప్రశ్నోత్తరాల సమయానికి ముందు మాకు మాట్లాడడానికిఅవకాశం ఇవ్వండి. ఇప్పటికే మేము బిఏసిలో రిక్వెస్టు చేశాము. తెలంగాణలో మూడున్నర కోట్ల మంది రైతులున్నారు.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి (మైకు లేకుండా):–** అధ్యక్షా, ఒక సభ్యుడు అగౌరవప్రదంగా కూర్చోండి అని మాట్లాడడం................

**శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్:–** అధ్యక్షా, దయచేసి మేము అడిగిన అడ్జర్న్‌మెంట్ మోషన్‌కి అవకాశం ఇవ్వండి.

**మిస్టర్ ఛైర్మన్:–** రైతుల విషయాన్ని మరో రూపంలో తప్పకుండా చర్చిద్దాం. దయచేసి కూర్చోండి. ప్రశ్న నెం. 2181(2).......

(అంతరాయం)

( కాంగ్రెస్ పార్టీ సభ్యులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీమతి ఆకుల లలిత, శ్రీ కె.దామోదర్ రెడ్డి...... 'ఇదేమి రాజ్యం, ఇదేమి రాజ్యం, పోలీసు రాజ్యం, పోలీసు రాజ్యం'....... రైతు వ్యతిరేక ప్రభుత్వ విధానాలు నశించాలి..... రైతులు పండించే పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించాలి....... అంటూ నినాదాలు చేస్తూ వెల్‌లోకి వచ్చారు)

(బోగస్ రైతు సమన్వయ సమితులు రద్దు చేయాలి, రాష్ట్రంలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి, రైతు వ్యతిరేక ప్రభుత్వం నశించాలంటూ కాంగ్రెస్ పార్టీ సభ్యులు వెల్‌లో నిలబడి ప్లకార్డులు ప్రదర్శించారు)

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రివిలేజ్ నోటీసు ఇవ్వండి, తప్పకుండా చర్య తీసుకుందాం.

(అంతరాయం)

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి** (మైకు లేకుండా)**:–** ముఖ్యమైన అంశం అయితే చర్చించే అధికారం ఛైర్మన్ గారికి ఉంటుందని నిన్న బిఏసి సమావేశంలో గౌరవ ముఖ్యమంత్రి గారు అన్నారు.

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రివిలేజ్ నోటీసు ఇవ్వండి, తప్పకుండా చర్య తీసుకుందాం.

(అంతరాయం)

**మిస్టర్ ఛైర్మన్:–** దయచేసి అర్థం చేసుకోండి, మీరు ఈవిధంగా సభకు ఆటంకం కల్పించడం సబబు కాదు.

(అంతరాయం)

**మిస్టర్ ఛైర్మన్:–** దయచేసి పెద్దల సభ గౌరవాన్ని కాపాడండి. మీరు ఏ ఉద్దేశంతో సభకు వచ్చారో నాకు అర్థం అవడం లేదు.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి** (మైకు లేకుండా)**:–** రైతుల అంశం ముందు చర్చించండి.

**మిస్టర్ ఛైర్మన్:–** మీరు చెప్పింది చేయడానికేనా నేను ఇక్కడ కూర్చుంది.

**శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి** (మైకు లేకుండా)**:–** ఇది మా అప్పీల్ అధ్యక్షా...... ఇది పబ్లిక్‌కి సంబంధించిన అంశం. వేలమంది అరెస్ట్ అయ్యారు.

(అంతరాయం)

**మిస్టర్ ఛైర్మన్:–** మంత్రిగారూ సమాధానాన్ని కంటిన్యూ చేయండి.

## I. <u>ప్రశ్నోత్తరాలు</u>

### గ్రూప్–2 పరీక్షలలో అవకతవకలు

ప్రశ్న నెం.2181(2)

సర్వశ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, టి. సతీష్ కుమార్, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) ఓఎంఆర్ షీట్లలో కోడింగ్, డీ–కోడింగ్ ఏర్పాట్లు లేకుండా టిఎస్‌పిఎస్‌సి గతంలో గ్రూపు–2 పరీక్షలు నిర్వహించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

(ఇ) టిఎస్‌పిఎస్‌సి ఇటీవల నిర్వహించిన గ్రూపు–2 పరీక్షలలో అనేక అక్రమాలు చోటు చేసుకున్న విషయం కూడా వాస్తవమేనా ;

(ఈ) హైకోర్టులో కేసులు దాఖలయిన విషయం కూడా వాస్తవమేనా;

(ఉ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటి?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున గౌరవనీయులైన రోడ్లు,భవనాల మరియు మహిళా, శిశు అభ్యుదయ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):– (అ) టిఎస్‌పిఎస్‌సి 2016 సంవత్సరంలో ఒకే ఒక గ్రూపు–2 పరీక్షను నిర్వహించింది. సిబిఎస్‌ఇ, ఇతర పిఎస్‌సిలు ఉపయోగించిన ఓఎంఆర్ షీటు నమూనాను టిఎస్‌పిఎస్‌సి ఉపయోగించింది. ప్రస్తుతం ఉపయోగిస్తున్న ఓఎంఆర్ షీటు రెండు భాగాలుగా చిరిగిపోకూడదు. కనుక వ్యక్తిగతంగా నిర్వహించవలసిన

అవసరం లేదు. అందువల్ల, ఓఎంఆర్ రెండు భాగాలను మ్యాచ్ చేయడానికి కోడ్ అవసరం లేదు. అయితే, ఓఎంఆర్ షీట్ల బార్ కోడ్‌పై కొంత సమాచారాన్ని ఉంచడమయింది. ఈ రిక్రూట్‌మెంట్ నిమిత్తం వ్రాత పరీక్షకు ఉపయోగించే ఓఎంఆర్ సమాధానపత్రం నమూనాను, అభ్యర్థుల అవగాహన, అభ్యాసం నిమిత్తం కమీషన్ వెబ్‌సైట్‌లో ఉంచడమయింది.

(ఆ) ప్రస్తుతం వినియోగిస్తున్న ఓఎంఆర్ షీట్లు వ్యక్తిగత నిర్వహణను తొలగించి నియామక ప్రక్రియలో సమయాన్ని తగ్గిస్తాయి.

(ఇ) అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయన్న ఆరోపణ వాస్తవం కాదు.

(ఈ) గౌరవ హైకోర్టులో 5 కేసులు దాఖలు అయ్యాయి.

(ఉ) కమీషన్ అన్ని వాదనలకు, ఆరోపణలకు సమాధానమిస్తూ కౌంటర్ అఫిడవిట్లను దాఖలు చేసింది. గౌరవ హైకోర్టు 4-8-2017 తేదీగల డబ్ల్యు.పి.నెం.18834/2017 ద్వారా ధృవపత్రాల తనిఖీ ప్రక్రియను కొనసాగించడానికి అనుమతిస్తూ ఉత్తరువులను జారీ చేసింది. ఈ విషయాలు గౌరవ హైకోర్టులో పరిశీలనలో ఉన్నాయి.

**శ్రీ మహమ్మద్ ఆలీ షబ్బీర్** (మైకు లేకుండా)**:-** అధ్యక్షా మేము ఛైర్మన్ గారి మీదున్న గౌరవంతో వెళ్లిపోతున్నాము. కానీ, మాకు ప్రొటెస్ట్ చేసే అవకాశం కూడా ఇవ్వడం లేదు. ప్రొటెస్ట్ చేసే అవకాశం ఇవ్వండి, చేతులెత్తి దండం పెడుతున్నాను.

(ఈ సందర్భంగా సభ్యులు శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్, శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, శ్రీమతి ఆకుల లలిత మరియు శ్రీ కె.దామోదర్ రెడ్డి సభ నుంచి బయటకు వెళ్లారు)

మిస్టర్ ఛైర్మన్**:-** ప్రశ్న నెం.2139(3)......

**నిజామాబాద్ జిల్లా, జక్రాన్‌పల్లి మండలం వద్ద విమానాశ్రయం**

ప్రశ్న నెం.2139(3)

డా. ఆర్. భూపతిరెడ్డి, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) నిజామాబాద్ జిల్లా, జక్రాన్‌పల్లి మండలం వద్ద విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, సదరు ఉద్దేశానికై సేకరించడానికి గాను గుర్తించిన భూమి యొక్క గ్రామం వారి వివరాలు ఏమిటి;

(ఇ) సదరు విమానాశ్రయాన్ని ఏర్పాటు చేయడానికి అవసరమైన అనుమతిని ఎప్పటిలోగా ఇవ్వడమవుతుంది?

గౌరవ ముఖ్యమంత్రి గారి తరపున గౌరవనీయులైన పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి (శ్రీ కె. తారకరామారావు):- (అ) అవునండీ.

(ఆ) ప్రతిపాదిత స్థలంలో ప్రాథమికంగా, ఆర్గుల్, కొలిప్యాక, తొర్లికొండ, మనోహరాబాద్ మరియు జక్రాన్‌పల్లి అనే 5 గ్రామాలు ఉన్నాయి. మొత్తం భూమి ప్రాంతం 1611.47 ఎకరాలు. దీనిలో ప్రభుత్వ అసైన్డ్ భూమి 809.10 ఎకరాలు, పట్టాభూమి 802.37 ఎకరాలు ఉంది.

(ఇ) ప్రస్తుతానికి సంబంధిత అధికారుల నుండి ఆమోదాలను పొందేందుకు ఎటువంటి కాలపరిమితిని నిర్ణయించలేదు. అయితే, సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యతల అధ్యయనాన్ని నిర్వహించడానికి ఆర్ఐటిఇఎస్‌ను నియమించడమయింది. సాంకేతిక, ఆర్థిక సాధ్యాసాధ్యతల అధ్యయన నివేదిక ఆర్థిక సాధ్యాసాధ్యతల అధ్యయన నివేదిక, ట్రాఫిక్ డిమాండు, ఫోర్‌క్యాస్ట్ నివేదిక మున్నగు వాటిని సమర్పించిన తర్వాత ప్రతిపాదిత స్థల ఆమోదానికి దరఖాస్తులను, కేంద్ర ప్రభుత్వ రక్షణ మంత్రిత్వశాఖ నుండి నిరభ్యంతర ధృవపత్రాన్ని తీసుకోవడమవుతుంది.

**డా. ఆర్. భూపతిరెడ్డి (స్థానిక సంస్థలు - నిజామాబాద్):-** అధ్యక్షా, జక్రాన్‌పల్లిలో ఎయిర్‌పోర్టు ఏర్పాటు చేస్తామని దగ్గర, దగ్గర పది సంవత్సరాలు అవుతోంది. ప్రభుత్వం ఇప్పటికే ఏ, ఏ గ్రామాల్లో ఎంతెంత భూమి తీసుకోవాలనే ఆలోచనకు వచ్చింది. ఈ స్థలం నిజామాబాద్‌కి దాదాపు 30 కిలోమీటర్లు ఉంటుంది. మామూలుగా నిజామాబాద్ వారు ఎయిర్‌పోర్టుకి రావాలంటే అటు నాందేడ్‌కి, నాగాపూర్‌కి గాని వెళ్లాలి, ఇటు హైదరాబాద్‌కి

గాని రావాలి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఒక ప్రణాళికతో అక్కడ ఎయిర్‌పోర్టు పెట్టాలని నిర్ణయించడం జరిగింది. ఎయిర్‌పోర్ట్ పెట్టాలనే స్థలం ప్రక్కనుండే వార్ధా–డిచ్‌పల్లి పవర్ గ్రిడ్ కార్పొరేషన్‌కి సంబంధించిన లైన్స్ వెళ్తున్నాయి. ఒకవేళ ఎయిర్‌పోర్టు వస్తే ఈ పవర్ గ్రిడ్ కార్పొరేషన్ లైన్స్ అడ్డంకిగా మారే అవకాశం ఏమైనా ఉన్నదా? తెలియజేయాలని మరియు ఒకవేళ నిజంగానే ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు చేస్తే అది ఎప్పటిలోగా పూర్తి చేస్తారో తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. నిజంగా కూడా ఎయిర్‌పోర్ట్ వస్తే చాలా ఉపయోగాలున్నాయనేది నా ఉద్దేశం.

**శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గౌడ్ (శాసనసభ నియోజక వర్గం):–** అధ్యక్షా, గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అక్కడ ఎయిర్‌పోర్ట్ పెట్టాలనే ఉద్దేశంతో జక్రాన్‌పల్లిలో సర్వే చేయడం జరిగింది. ఆ స్థలంలో డ్రైపోర్టు ఏర్పాటు చేస్తున్నారనే కొన్ని వార్తలు వచ్చాయి. డ్రైపోర్టుగా మారుస్తున్నారా, లేదా అనే విషయాలు తెలియజేయాలని మీద్వారా గౌరవ మంత్రివర్యులను కోరుతున్నాను. అక్కడ దాదాపు వెయ్యి ఎకరాలకు పైగా ప్రభుత్వ భూమి ఉంది. డ్రైపోర్టు వస్తే, రైతులు పండించిన పంటను అక్కడినుండి ఇతర దేశాలకు ఎగుమతి చేసే అవకాశం ఉంటుంది. కాబట్టి, ఒకవేళ ఎయిర్‌పోర్ట్ సాధ్యం కాకపోతే కనీసం డ్రైపోర్టునైనా ఏర్పాటు చేయాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ ఆర్. భూపతిరెడ్డి గారు వార్ధా–డిచ్‌పల్లి పవర్ లైన్స్ వల్ల ఏమైనా ఇబ్బందులున్నాయా? అని అడిగారు. దానివల్ల ఏరకమైన ఇబ్బందులుండవు. మన రాష్ట్రంలో ఇప్పటికే శంషాబాద్, బేగంపేట, హకీంపేట, దుండిగల్, నాదర్‌గూల్ వంటి ఐదు ఆపరేషనల్ ఎయిర్‌పోర్ట్స్ ఉన్నాయి. దీంతోపాటు బసంత్‌నగర్, వరంగల్ జిల్లా మామునూర్ అలాగే ఆదిలాబాద్ జిల్లాలో నాన్ ఆపరేషనల్ ఎయిర్‌పోర్ట్స్ కూడా కొన్ని ఉన్నాయి. దాంతోపాటుగా ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం కొత్తగా రీజనల్ కనెక్టివిటీ అనే స్కీమ్ తెచ్చింది. అందులో భాగంగా కొత్తగూడెం, జక్రాన్‌పల్లి వంటి ఎయిర్‌పోర్ట్స్ గురించి ఆలోచిస్తున్నాము. దీనికి సంబంధించి feasibility study అనేది ముగిసిన తరువాత ప్రభుత్వం ఒక తుది నిర్ణయం తీసుకోవడం జరుగుతుంది.

గౌరవ సభ్యులు శ్రీ ఉల్లోళ్ల గంగాధర్ గారు అడిగినట్లుగా జక్రాన్‌పల్లి ఎయిర్‌పోర్ట్ feasibility అవుతుందా, కాదా అనేది feasibility study report వచ్చిన తరువాత తెలుస్తుంది. కాబట్టి, ఆ నివేదిక వచ్చిన తరువాత వారికి సమాధానం చెప్పగలుగుతానని మీద్వారా తెలియజేస్తున్నాను.

## ఎస్.సి. మరియు ఎస్.టి. సబ్–ప్లాన్ క్రింద నిధుల కేటాయింపు

ప్రశ్న నెం.2197(4)

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి గారు ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలో ఎస్‌సి, ఎస్‌టి ఉప–ప్రణాళిక క్రింద 2014–15, 2015–16, 2016–17 సంవత్సరాలకు కేటాయించిన, ఖర్చు చేసిన నిధుల వివరాలు ఏమిటి;

(ఆ) కేటాయించిన నిధులను ఉద్దేశించిన లక్ష్యాల కోసం ఖర్చు చేయలేదన్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఈ) 2017–18 ఆర్థిక సంవత్సరానికి ప్రత్యేక అభివృద్ధి నిధి క్రింద ఎస్‌సి, ఎస్‌టి కేటగిరీల కోసం కేటాయించిన, ఖర్చు చేసిన నిధుల వివరాలు ఏమిటి?

గౌరవనీయులైన షెడ్యూల్డు కులాల అభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ జి. జగదీష్ రెడ్డి):–

(అ) షెడ్యూలు కులాలకు సంబంధించి :–

ఎస్‌సిఎస్‌పి

(రూ.కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వ్యయం |
|---|---|---|
| 2014–15 | 7579.45 | 2936.26 |
| 2015–16 | 8089.24 | 4682.48 |
| 2016–17 | 10483.96 | 5257.61 |

షెడ్యూలు తెగలకు సంబంధించిః-

టిఎస్‌పి

(రూ.కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | వ్యయం |
|---|---|---|
| 2014-15 | 4559.81 | 1727.90 |
| 2015-16 | 5035.68 | 3221.87 |
| 2016-17 | 6171.15 | 3139.17 |

(ఆ) షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకి సంబంధించి ; లేదండీ.

(ఇ) షెడ్యూలు కులాలు, షెడ్యూలు తెగలకి సంబంధించి; ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

(ఈ) షెడ్యూలు కులాలకి సంబంధించి

ఎస్‌సిఎస్‌డిఎఫ్

(రూ.కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | 21-10-2017 తేదీ నాటికి వ్యయం |
|---|---|---|
| 2017-18 | 14375.13 | 4971.60 |

షెడ్యూలు తెగలకి సంబంధించి

ఎస్‌టిఎస్‌డిఎఫ్

(రూ.కోట్లలో)

| సంవత్సరం | బడ్జెట్ అంచనాలు | 21-10-2017 తేదీ నాటికి వ్యయం |
|---|---|---|
| 2017-18 | 8165.87 | 2928.55 |

10.20 ఉ. **శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు-హైదరాబాద్)ః-** ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ విషయంలో దేశమంతా మనవైపు చూస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు పెద్ద ఆలోచన చేసి వారే స్వయంగా ఎన్నో రెవ్యూ మీటింగ్స్ కూడా నిర్వహించడం జరిగింది. గౌరవ మంత్రిగారు ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో చూసినట్లయితే, బడ్జెట్ అంచనాలకు మనం ఖర్చు పెట్టింది చాలా తక్కువగా కనిపిస్తోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మన ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేయడం జరిగింది. మనం ఏదైతే అంచనాలు రూపొందించుకుంటామో, ఆ మేరకు నిధులు ఖర్చు చేసినప్పుడే మన లక్ష్యానికి చేరుకోగలుగుతాము.

జూలై 26వ తేదీ దినపత్రికల్లో ఎస్సీ, ఎస్టీ రైతులకు రూ.1,000 కోట్లు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద ఖర్చు పెట్టినట్లు వచ్చిన వార్తలను చూశాము. ముఖ్యంగా నల్గొండ జిల్లా వ్యవసాయ శాఖాధికారులు ప్రభుత్వానికి ఒక లేఖ రాయడం జరిగింది. మా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ రైతులు ఎవరూ లేరు, జిల్లాకు కేటాయించిన రూ.46 కోట్లు ఏవైతే ఉన్నాయో, అవన్నీ జనరల్ పర్పస్‌కి వినియోగించుకోవడానికి అనుమతించమని ఆర్థికశాఖకు రాస్తే, వారు అంగీకారం తెలిపినట్లు తెలిసింది. అదేవిధంగా పాత వాళ్లు చేసిన తప్పులే మనం చేస్తుంటే బాగుండదు అధ్యక్షా. కాబట్టి దాని గురించి వివరించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ జి. జగదీష్ రెడ్డిః-** అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు గారు దినపత్రికల్లో వచ్చిన వార్తల గురించి ప్రస్తావించారు. అది కరెక్టు కాదు. తప్పుడు సమాచారం. గౌరవ సభ్యులు అటువంటి విషయాలు నమ్మకూడదని తెలియజేస్తున్నాను. నిధులకు సంబంధించి గతంలో ప్రభుత్వం మాటల వరకే పరిమితమైంది. కానీ ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో ఖర్చు చేసిన నిధులను ఒకసారి పరిశీలించినట్లయితే గౌరవ సభ్యులకు అర్థమవుతుంది. తెలంగాణ ప్రభుత్వం వచ్చి మూడున్నర సంవత్సరాలవుతుంది.

ఎస్సీ సబ్‌ప్లాన్ క్రింద ఆ నాటి ప్రభుత్వం మూడున్నర సంవత్సరాలలో చేసిన వ్యయం రూ.6,792.95 కోట్లు అయితే, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలోనే మన ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.17,474.29 కోట్లు. అదేవిధంగా ఎస్టీ సబ్‌ప్లాన్ క్రింద 2014-15 సంవత్సరం కంటే ముందు ఆ నాటి ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.6,723.53 కోట్లు అయితే, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలోనే మన ప్రభుత్వం పెట్టిన ఖర్చు రూ.11,017.38 కోట్లు. అదేవిధంగా 2014 నుండి 2017 సంవత్సరాల మధ్యకాలంలో చేసిన

ఖర్చుతో పోలిస్తే ఈ సంవత్సరం ఇప్పటికే పూర్తిస్థాయిలో అనుకున్న లక్ష్యాన్ని మనం చేరుకున్నాం. 2017-18 ప్లాన్ ప్రకారం మొత్తం స్టేట్ ప్లాన్‌లో జరిగిన ఖర్చు రూ.31,509 కోట్లు. దీనిలో ఎస్‌సిఎస్‌పి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్‌లో రూ.4,971 కోట్లు ఖర్చు చేయడం జరిగింది. అంటే, స్టేట్ ప్లాన్‌లో ఎంతైతే 35 శాతం ఖర్చు పెట్టడం జరిగిందో, అదే శాతంలో ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌లలో ఒక్క పైసా కూడా తక్కువ లేకుండా ఖర్చు చేయడం జరిగింది. ఈ రాబోయే ఐదున్నర మాసాల్లో ఇంకా ఎక్కువ ఖర్చవుతుంది తప్ప, తక్కువ ఖర్చయ్యే అవకాశం లేదు.

గౌరవ ముఖ్యమంత్రి గారు ప్రత్యేకమైన దృష్టి పెట్టడం వలన స్పెషల్ డెవలప్‌మెంట్ యాక్ట్ తెచ్చిన మొట్టమొదటి రాష్ట్రంగా భారత దేశంలోనే మనం ఒక ప్రత్యేకతను చాటుకున్నాం. ఎస్సీ, ఎస్టీల అభివృద్ధికి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రి గారికి ఉన్న దార్శనికత ఏమిటో గౌరవ సభ్యులందరికీ కూడా తెలుసు. గతంలో నామ మాత్రం చట్టం చేసి, రూల్స్‌ని కూడా ఫ్రేమ్ చేయకుండా వదిలేసి పోయారు. ఆ తరువాత రూల్స్‌ను ఫ్రేమ్ చేద్దామనుకుంటున్న సందర్భంలోనే కేంద్ర ప్రభుత్వం మన యొక్క బడ్జెట్ విధానాలని మార్చిన తరువాత, దానికి అనుకూలంగా మనం కూడా మార్చుకోవాల్సి వచ్చింది.

కాబట్టి, అదే సందర్భంలో ఆ అవకాశాన్ని మనం వినియోగించుకొని మరింత సమర్థవంతమైన చట్టాన్ని తయారు చేయాలి. అనుసూచిత వర్గాల వారికి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఖర్చు కాకుండా ఉండడానికి లేదు. ఏదేని కారణం చేత ఒకటి, రెండు రూపాయల ఖర్చు తగ్గినప్పటికీ, మరుసటి సంవత్సరం దానిని కాంపెన్సేట్ చేసే పద్ధతుల్లో మనం చట్టాన్ని తీసుకువచ్చాం.

భారతదేశం మొత్తానికి కూడా మనమే ఆదర్శంగా ఉండేటువంటి గొప్ప చట్టాన్ని తీసుకువచ్చి, రూల్స్‌ని ఫ్రేమ్ చేసుకొని, దానికి కావలసిన పద్ధతుల్లో పూర్తిస్థాయిలో అధికారులు, సెక్రటరీల స్థాయిలో ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ, నిధులు ఖర్చు చేయడమే కాకుండా, నిజంగా ఆయా వర్గాల యొక్క అభివృద్ధి కొరకు, వాళ్ళ జీవితాల్లో వెలుగు నింపడానికి సక్రమంగా వినియోగించబడుతున్నాయో, లేదో అనే కోణంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తూ, మాకు డైరెక్షన్స్ ఇస్తున్నారు. ఇప్పటికే, ఆ పద్ధతుల్లో ఆరున్నర మాసాల కాలంలో మన స్టేట్‌ప్లాన్ ప్రకారం ఎంతమొత్తం ఖర్చవుతుందో, దానికి సరైన నిష్పత్తిలోనే మనం కూడా పూర్తిస్థాయిలో ఖర్చు పెట్టడం జరిగిందని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**శ్రీ యం.యస్. ప్రభాకర్ రావు:–** అధ్యక్షా, ఒక్కొక్క డిపార్ట్‌మెంట్‌కు మనం ఎంత డబ్బులు రిలీజ్ చేశాం, ఎంత ఖర్చు పెట్టాం, ఇంకా ఎంత మిగిలి ఉంది అనే వివరాలను సభ్యులకు సర్క్యులేట్ చేస్తే, మేము కూడా మాట్లాడడానికి అవకాశముంటుంది. అదేవిధంగా రూల్స్ ఫ్రేమ్ చేశారు కాబట్టి, దానికి సంబంధించిన ఎటువంటి సమాచారం మా దగ్గర లేదు. కాబట్టి, దయచేసి ఆ సమాచారం కూడా మాకు అందించాలని మీద్వారా కోరుతున్నాం.

**శ్రీ జి. జగదీష్ రెడ్డి:–** అధ్యక్షా, గౌరవ సభ్యులు అడిగిన వివరాలతోపాటు, రూల్స్‌కి సంబంధించిన పూర్తి సమాచారం కూడా వారికి తప్పకుండా పంపించడం జరుగుతుంది. శాఖల వారీ ఖర్చు వివరాలను గౌరవ సభ్యులకు తప్పనిసరిగా అందజేస్తామని తమరి ద్వారా వారికి తెలియజేస్తున్నాను.

### రాష్ట్రంలో "ఆరోగ్య లక్ష్మి" పథకం అమలు

ప్రశ్న నెం.2293(5)

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, డా. మాదిరెడ్డి శ్రీనివాస రెడ్డి, శ్రీ డి. రాజేశ్వర రావు, ఎం.ఎల్.సి.లు:– గౌరవనీయులైన రోడ్లు, భవనాల మరియు మహిళా, శిశు అభ్యుదయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద ఆహారాన్ని అందిస్తున్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ పథకం క్రింద ఇప్పటివరకు ప్రయోజనం పొందిన లబ్ధిదారుల సంఖ్య ఎంత;

(ఈ) ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో దీని నిమిత్తం మంజూరు చేసి, ఖర్చు చేసిన మొత్తం వివరాలేమిటి?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల మరియు మహిళా, శిశు అభ్యుదయ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వర రావు):- (అ) అవునండీ.

(ఆ) మహిళలు, పిల్లలలో పౌష్టికాహార లోపాన్ని తగ్గించే ఉద్దేశంతో 2015 జనవరి నుండి రాష్ట్రంలో ఆరోగ్య లక్ష్మిని అమలు చేయడమయింది.

అన్నం, పప్పు, కూరగాయలు, ఒక గుడ్డు మరియు అక్కడికక్కడే త్రాగేలా రోజుకు 200 ఎంఎల్ పాలతో కూడిన వేడిగా వండిన ఆహారాన్ని ఏడాదికి 300 రోజుల పాటు ఆరోగ్య లక్ష్మి క్రింద గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు సమకూర్చడమవుతున్నది.

కేంద్ర ప్రభుత్వ విడుదలకు అదనంగా, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు ప్రతీ రోజు 200 ఎంఎల్ పాలను, నెల ఒక్కింటికి 14 గుడ్లను అదనంగా ఇవ్వడానికి అయ్యే వ్యయాన్ని భరించడానికి రాష్ట్ర ప్రభుత్వం అదనపు బడ్జెట్‌ను విడుదల చేస్తున్నది.

ఒక వ్యక్తికి రోజుకు రూ.21/-లను ఖర్చు చేయడమవుతున్నది. ఇందులో రూ.3.50లను భారత ప్రభుత్వం విడుదల చేస్తుండగా రూ.17.50లను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తున్నది.

(ఇ) ఆరోగ్య లక్ష్మి కార్యక్రమాన్ని 2017, ఆగష్టు వరకు 3,59,349 మంది గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులకు సమకూర్చడమవుతున్నది.

(ఈ) 2017-18 ఆర్థిక సంవత్సరానికి రూ.789 కోట్ల మొత్తాన్ని (రూ.360 కోట్లను పౌష్టికాహారం క్రింద, రూ.429 కోట్లను ఆరోగ్య లక్ష్మి క్రింద) కేటాయించడమయింది. ఇప్పటివరకు రూ.412.91 కోట్ల మొత్తానికి బడ్జెట్‌ను విడుదల చేయడమయింది.

ఈ రోజు వరకు అయిన వ్యయం రూ.163.21 కోట్లు. మిగిలిన నిధుల కోసం బిల్లులు క్లియరెన్స్ ప్రక్రియలో ఉన్నాయి.

**శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (శాసనసభ నియోజకవర్గం):-** అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు చాలా చక్కని సమాధానం చెప్పారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందున్న కార్యక్రమం అమలుకీ, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పుడు ఈ కార్యక్రమంలో చేసిన మార్పులేంటి? అదేవిధంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు ఈ కార్యక్రమానికి ఎంత ఖర్చు చేశారు? తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఇప్పటి వరకు విడుదల చేసిన నిధులెంత? ఆరోగ్యలక్ష్మి యొక్క ఫలితాలు ఏవిధంగా ఉన్నాయి? ఈ వివరాలను తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:-** అధ్యక్షా, తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాకమునుపు టేక్ హోమ్ రేషన్ కింద బియ్యం, పప్పు, నూనె తదితర వస్తువులు ఇంటికి పంపిణీ చేసే కార్యక్రమం ఉండేది. అది గౌరవ ముఖ్యమంత్రి గారికి సంతృప్తికరంగా లేకపోవడం, అది దుర్వినియోగమవడం, వాటివల్ల పేద ప్రజలకి న్యాయం జరగకపోవడం మూలానా, ఏది ఏమైనా సరే, మనమే భోజనం తయారు చేసి ఆ తల్లులకిగానీ, పిల్లలకిగానీ భోజనం పెట్టాలనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం భరాయించినా, భరాయించక పోయినా మనమే ఆ ఖర్చును భరాయించి ఆ పేద ప్రజలకు సాయం చేయాలనే ఉద్దేశంతో ఆరోగ్యలక్ష్మి సంపూర్ణ భోజనం 81 ప్రాజెక్టులతో, పాలు, గుడ్లు, మొత్తం 25 రోజులకు సరిపోయే విధంగా పథకానికి రూపకల్పన చేయడం జరుగుతోంది. సంపూర్ణ భోజనం అన్ని ప్రాజెక్టుల్లో కూడా 30 రోజులకి ముందు ఈ కార్యక్రమం జరుగుతోంది. 7 నెలల నుండి 3 సంవత్సరాల వయసున్న పిల్లలకు గతంలో 8 గుడ్లు ఇవ్వగా, ఇప్పుడు 16 గుడ్లు ఇవ్వడం జరుగుతోంది. 6 సంవత్సరాల వయసున్న పిల్లలకు గతంలో 16 గుడ్లు ఇవ్వగా ప్రస్తుతం 30 గుడ్లను అందించడం జరుగుతోంది.

గౌరవ సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు అడిగిన ప్రశ్నకు సమాధానంగా, తెలంగాణ రాష్ట్రం రాకపూర్వం ఉమ్మడి రాష్ట్రంలో 2008-09 నుంచి 2013-14 వరకు విడుదల

చేసిన నిధులు మొత్తం రూ.884 కోట్లు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఈ మూడు సంవత్సరాల్లోనే రూ.928.94 కోట్లు ఈ పథకానికి ఖర్చు పెట్టాం. ఫలితాలు కూడా అడిగారు. దీనివల్ల 5 ఏళ్ళ లోపు పిల్లల్లో తక్కువ బరువు ఉండే పిల్లల శాతం 33గా ఉండేది, ఇప్పుడు 28.5 శాతంగా ఉంది. 5 ఏళ్ళలోపు పిల్లల్లో వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవడాన్ని 43 శాతం నుండి 28 శాతానికి తగ్గించడం జరిగింది. 5 ఏళ్ళలోపు పిల్లల్లో రక్తహీనత గతంలో 79.6 శాతం ఉండగా ఇప్పుడు 60 శాతానికి తగ్గింది. గర్భిణి స్త్రీలలో రక్తహీనత 58.2 శాతం ఉంటే, ఇప్పుడు 49.8 శాతానికి తగ్గించడం జరిగింది. ఇవి నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే ద్వారా వెలువడిన ఫలితాలు.

**డా. యం. శ్రీనివాస రెడ్డి (నామినేటెడ్):-** అధ్యక్షా, ఈ ఆరోగ్యలక్ష్మి పథకం గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు, తరువాత 6 ఏళ్ళ లోపు పిల్లలకు ఈ పథకాన్ని వర్తింపచేస్తామన్నారు. ఇంకా సంతోషకరమైన విషయమేమంటే 3 ఏళ్ళ లోపు వయసున్న పిల్లలకు నెలకు 16 గుడ్లు, 3 నుండి 6 సంవత్సరాల వయసున్న పిల్లలకు నెలకు 30 గుడ్లు ఇస్తున్నారు. గుడ్లు ఇవ్వడం చాలా మంచి విషయం. ఎందుకంటే ఇదొక్కటే కల్తీ చేయలేని పదార్థం కాబట్టి, మనం అనుకున్న ఫలితాలనిచ్చే అవకాశముంది. కానీ, పిల్లలకు పాలు కూడా ఇచ్చే అవకాశముంటే చూడాలని కోరుతున్నాను. ఎందుకంటే పాలని చాలా మంది పిల్లలు ఇష్టపడతారు. గుడ్లను అందరు పిల్లలూ ఇష్టపడకపోవచ్చు. ఎందుకంటే మొదటి 3 సంవత్సరాల్లోనే పిల్లలు మానసికంగాగానీ, శారీరకంగాగానీ బాగా అభివృద్ధి చెందే అవకాశముంది కాబట్టి, ఎంత సమతుల్య ఆహారం ఇస్తే అంత సంతోషం. కాబట్టి, పాలు అందించే ప్రయత్నం చేస్తే బాగుంటుందని కోరుతున్నాను.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావు:-** అధ్యక్షా, నెల నుంచి 7 సంవత్సరాల వయసున్న పిల్లలకి బాలామృతం అనే పదార్థాన్ని న్యూట్రిషన్ ఎక్కువ రావడానికి, బలవర్ధకంగా ఉండడానికి అందిస్తున్నాం. పిల్లలకు పాలు ఇచ్చే విషయాన్ని పరిశీలిస్తాం.

## జాతీయ రహదారులను కలుపుతూ ప్రాంతీయ వలయ రహదార్లు

ప్రశ్న నెం.2312(6)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎం.ఎల్.సి.:- గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) రాష్ట్రంలో జాతీయ రహదారులను అనుసంధానం చేస్తూ రీజనల్ రింగ్ రోడ్డు వేయాలనే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి?

రోడ్లు, భవనాల మరియు మహిళా, శిశు అభ్యుదయ శాఖ మంత్రి (శ్రీ తుమ్మల నాగేశ్వరరావు):- (అ) అవునండీ.

(ఆ) కేంద్ర ప్రభుత్వ రోడ్లు, రవాణ & రహదారుల మంత్రిత్వ శాఖ ఈ క్రింది రెండు రాష్ట్ర రోడ్లను జాతీయ రహదారులుగా ప్రకటిస్తూ "సూత్రప్రాయ" ఆమోదాన్ని తెలియజేసింది.

i) సంగారెడ్డి (ఎన్‌హెచ్ 161 పై) – నర్సాపూర్ – తూప్రాన్ – గజ్వేల్ – జగదేవ్‌పూర్ – భువనగిరి – చౌటుప్పల్ (ఎన్‌హెచ్–65 పై) – 152 కి.మీ.

ii) చౌటుప్పల్ (ఎన్‌హెచ్–65 పై) – ఇబ్రహీంపట్నం– ఆమన్‌గల్ – షాద్‌నగర్ – చేవెళ్ల – శంకరపల్లి – కంది (ఎన్‌హెచ్–65 పై) – 186 కి.మీ.

ఈ రెండు రాష్ట్ర రోడ్లు హైదరాబాద్ నగరం చుట్టూ రీజనల్ రింగ్ రోడ్డు అవుతుంది.

ఈ రీజనల్ రింగ్ రోడ్డు ఈ క్రింది జాతీయ రహదారులను హైదరాబాద్ నగరానికి అనుసంధానిస్తున్నది.

1. ఎన్‌హెచ్–161:- సంగారెడ్డి – నాందేడ్ – అకోల రోడ్డు

2. ఎన్‌హెచ్–44 :- నాగ్‌పూర్ – హైదరాబాద్ – బెంగుళూర్ రోడ్డు

3. ఎన్‌హెచ్-163 ః- హైదరాబాద్ - వరంగల్ - భూపాలపట్నం రోడ్డు

4. ఎన్‌హెచ్-163ః- హైదరాబాద్ - మొయినాబాద్- చేవెళ్ల - మన్నెగూడ - కొడంగల్ రోడ్డు

5. ఎన్‌హెచ్-65ః- పూనే - హైదరాబాద్ - విజయవాడ రోడ్డు

6. ఎన్‌హెచ్-765ః- హైదరాబాద్ - ఆమన్‌గల్ - కల్వకుర్తి - శ్రీశైలం రోడ్డు

7. ఎన్‌హెచ్-765ః- హైదరాబాద్ - నర్సాపూర్ - మెదక్ రోడ్డు

(ఇ) సవివరమైన ప్రాజెక్టు నివేదికలు పురోగతిలో ఉన్నాయి.

**శ్రీ కర్నె ప్రభాకర్ (నామినేటెడ్)ః-** అధ్యక్షా, చాలా సంతోషం. ప్రపంచాన్ని ఆకర్షింపజేస్తున్నటువంటి హైదరాబాద్ నగరానికి మరొక రీజినల్ రింగ్‌రోడ్ రావడం, నిజానికి ఓఆర్ ఆర్ వల్ల హైదరాబాద్ నగరానికి అద్భుతమైన వసతులు, ప్రజలకు మరెన్నో గొప్ప ప్రయోజనాలు చేకూరుతున్న సందర్భంలో మరొక రోడ్డు అదనంగా రావడం చాలా సంతోషం. ముందు నుంచి కూడా చౌటుప్పల్-ఇబ్రహీంపట్నం, ఆమన్‌గల్-షాద్‌నగర్-చేవెళ్ళ అని చెప్తూ ఉన్నారు. అయితే, ఇప్పటికి దీనికి సంబంధించి స్పెసిఫిక్ పాయింట్స్‌కు సంబంధించిన సర్వే ఏమయినా నిర్వహించారా? దానికితోడు 338 కి.మీ.ల రీజినల్ రింగురోడ్డుకి సరిపోయే విధంగా భూసేకరణకు ఏమైనా ప్రతిపాదనలు చేశారా? ఇప్పటికే ఈ హైదరాబాద్ నగరానికి 1) గండుమల్కాపురం పారిశ్రామిక వాడ, 2) ముచ్చర్ల పారిశ్రామిక వాడలు రాబోతున్నాయి కాబట్టి వాటిని, ఓఆర్ఆర్‌కు అనుసంధానం చేస్తూ లింకు రోడ్ల కొరకు ప్రతిపాదనలు ఏమైనా చేశారా అనే విషయాల్ని తెలుపవలసిందిగా మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**SRI SYED AMINUL HASAN JAFRI (LOCAL BODIES - HYDERABAD):-** The Hyderabad Metropolitan Development Authority (HMDA) has proposed a Master Plan for the year 2030 and as part of that plan, it has initially proposed to build Regional Ring Road for a total length of 250 kilometres around the City of Hyderabad and its neighbouring districts in Telangana. Just now, the Hon'ble Minister has stated that the National Highways would be inter-linked with other National Highways so as to form the said Regional Ring Road. However, as proposed by the HMDA, the Government has approved and accorded permission only for 250 kilometres and to that extent necessary alignment has been indicated on the peripherals of HMDA area. Therefore, I would like to know whether the boundaries fixed by the HMDA are right and within the boundaries of the newly proposed Regional Ring Road or would it go beyond that Whether the proposed Regional Ring Road project is an inter-linking of existing roads? Will it be like that?

Secondly, what is the tentative cost of this Regional Ring Road? How much land is required to be acquired for the said project? Whether any Forest Land is covered under the said project and finally whether any time frame is fixed to complete the said mega project? These are the issues, which I would like the Hon'ble Minister to clarify.

Thank you for giving me this opportunity.

**శ్రీ తుమ్మల నాగేశ్వర రావుః-** అధ్యక్షా, రీజనల్ రింగ్ రోడ్ నిర్మాణం గౌరవ ముఖ్యమంత్రిగారి సంకల్పం. హైదరాబాద్ పట్టణం యొక్క అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాజెక్టును టేకప్ చేయడం జరిగింది. ఇప్పటికే ఓఆర్ ఆర్ ఉంది. దాని తరువాత వచ్చే అభివృద్ధి కూడా పెద్ద ఎత్తున జరుగబోతోంది. ఈ మధ్య కాలంలోనే శ్రీ కె. తారకరామారావు గారి ఆధ్వర్యంలో హైదరాబాద్ ఫార్మాసిటీ, ప్లాస్టిక్ పార్క్, సీడ్స్ పార్క్-ములుగు, మెడికల్ డివైసెస్ పార్క్, ఎల్ఈడీ పార్క్, ఎస్.ఎం.ఈ. పార్క్-మల్కాపూర్ ఇంకా అనేక పార్కులు కాంటెంప్లేషన్‌లో ఉన్నాయని ప్రభుత్వం దృష్టిలో ఉండబట్టే గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా ఢిల్లీకి వచ్చి, కేంద్రమంత్రి గారితో ఈ రీజినల్ రింగురోడ్ ప్రతిపాదన చేయడం, మంత్రిగారు కూడా పెద్ద మనసుతో వెంటనే ఆమోదించి, జాతీయ రహదారిగా ప్రకటించడం కూడా జరిగింది.

ఎన్.హెచ్. 161 – సంగారెడ్డి–నాందేడ్ రోడ్డు, ఎన్. హెచ్. 44 – నాగ్‌పూర్– హైదరాబాద్– బెంగళూరు రోడ్డు, ఎన్.హెచ్. 163 – హైదరాబాద్–వరంగల్–భూపాల్‌పల్లి రోడ్డు, ఎన్.హెచ్. 163 – హైదరాబాద్–మొయినాబాద్–చేవెళ్ళ–మన్నెగూడ–కొడంగల్ రోడ్డు, ఎన్.హెచ్. 65 – పూణే–హైదరాబాద్–విజయవాడ రోడ్డు, ఎన్.హెచ్. 765 – హైదరాబాద్– ఆమన్‌గల్–కల్వకుర్తి–శ్రీశైలం రోడ్డు, ఎన్.హెచ్. 765 – హైదరాబాద్–నర్సాపూర్–మెదక్ రోడ్లని అనుసంధానించేట్లుగా ఈ రీజినల్ రింగురోడ్డుని రూపకల్పన చేయడం జరిగింది.

**10.40 ఉ.** గౌరవ సభ్యులు దీని యొక్క పురోగతి గురించి అడిగారు. దీనికి దాదాపు 4000 ఎకరాలు కావాలని అంచనా వేయడం జరిగింది. మొదటగా 4 లేన్లుగా వేసుకొని అవసరమైతే దానిని 6లేన్లుగా మార్చుకునే విధంగా భూసేకరణ చేయాలనుకుంటున్నాము. భూసేకరణ కోసం దాదాపు రూ. 1,000 కోట్లు అవసరమవుతుందని అంచనా వేయడం జరిగింది. ఎలైన్‌మెంట్ సర్వే దాదాపుగా పూర్తి అయ్యింది. డిపిఆర్ రాగానే పూర్తి వివరాలను అందించడం జరుగుతోందని గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**మిస్టర్ ఛైర్మన్:–** ప్రశ్న నెం. 2380 సభ్యుడి కోరిక మేరకు వాయిదా వేయడం జరిగింది.

**జి.హెచ్.ఎం.సి. పరిధిలోని ప్రాంతాల ముంపు**

ప్రశ్న నెం.2183 (8)

శ్రీ ఎన్. రామచంద్రరావు, ఎం.ఎల్.సి.:– గౌరవనీయులైన సమాచార సాంకేతిక, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) హైదరాబాదు నగరాన్ని అధిక వర్షాలు ముంచెత్తినప్పుడు గ్రేటర్ హైదరాబాదు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అనేక ప్రాంతాలు ముంపుకు గురి అయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయితే, అందుకు గల కారణాలు ఏమిటి;

(ఇ) ఈ విషయంలో తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలేమిటి?

గౌరవనీయులైన సమాచార సాంకేతిక, మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ కె. తారక రామారావు):– (అ) అవునండీ

(ఆ) జిహెచ్ఎంసి కేవలం 1,221 కి.మీ. వరద నీటి డ్రైనేజీ వ్యవస్థను కలిగి ఉంది. అయితే, ఇది చాలినంతగా లేదు. ఫలితంగా వర్షాకాలంలో వివిధ ప్రాంతాల వద్ద వర్షం నీరు నిలిచిపోవడానికి కారణమవుతుంది. ఇది కాకుండా, చెరువులు, నాలాలను ఆక్రమించిన ఫలితంగా వాటి ద్వారా ప్రవహించే వర్షపు నీటి ప్రవాహ సామర్థ్యం కూడా తగ్గిపోయింది.

(ఇ) (1) జిహెచ్ఎంసి రూ. 230.00 కోట్ల వ్యయంతో 47 వరద నీటి కాలువల కోసం నీటి ప్రవాహాన్ని మెరుగుపరిచేందుకు అభివృద్ధి పనులను చేపట్టింది.

(2) దీర్ఘకాలికంగా నీరు నిలిచే 13 ప్రాంతాలను గుర్తించి, వాటిని పరిష్కరించడానికి చర్యను చేపట్టడమవుతున్నది. ఆక్రమణలను తొలగించడం ద్వారా నాలాలను మరింత విస్తృత పరచడానికి ప్రత్యేక చర్యను చేపట్టడమవుతున్నది.

(3) జిహెచ్ఎంసి నిధుల సహాయంతో, జిహెచ్ఎంసి పరిధిలో 63 చెరువుల అభివృద్ధి, సుందరీకరణ చర్యలను చేపట్టడమవుతుంది. సుమారు 20 చెరువులను మిషన్ కాకతీయలో భాగంగా పట్టణ చెరువుల సమగ్ర అభివృద్ధి క్రింద ప్రతిపాదించడమయింది.

(4) వర్షపు నీటి నిల్వలకు గురికాగల ముఖ్యమైన 346 రోడ్లను జిహెచ్ఎంసి గుర్తించింది. రూ.121.44కోట్ల వ్యయంతో ఆ సమస్య నివారణకు అంచనాలను రూపొందించడమయింది. రాబోయే వర్షాకాలం నాటికి రూ. 121.44 కోట్ల వ్యయంతో సమస్యలన్నింటిని పరిష్కరించడానికి అంచనాలను రూపొందించడమవుతున్నది.

**శ్రీ ఎన్. రామచంద్ర రావు (పట్టభద్రుల నియోజకవర్గం – మహబూబ్‌నగర్, రంగారెడ్డి**

**మరియు హైదరాబాద్):-** అధ్యక్షా, మంత్రిగారు ఇచ్చిన సమాధానంలో టెక్నికల్‌సమస్యలు ఉన్నా కొన్ని వాస్తవాలు కూడా లేకపోలేదు. కానీ గత సంవత్సరంలో ఇదే సమయంలో వానలు కురవడం వలన ఏ ప్రాంతాలు అయితే ముంపునకు గురైనాయో అవే ప్రాంతాలు ఈ సంవత్సరం కూడా మళ్లీ ముంపునకు గురైనాయి. నేను ప్రభుత్వాన్ని కోరేదేమంటే గత సంవత్సరంలో జరిగిన విషయాలను దృష్టిలో పెట్టుకొని ఆ సమస్యల పరిష్కారం కోసం ఎటువంటి చర్యలను తీసుకున్నాము? చర్యలు తీసుకున్నా మరలా అటువంటి సమస్యలే ఎందుకు పునారావృతం అవుతున్నాయి? గత సంవత్సరంలో వానలు కురిసినప్పుడు మల్కాజ్‌గిరి, అల్వాల్, సికింద్రాబాద్, ఎల్.నారాయణ నగర్ వంటి ప్రాంతాలను పర్యటించడం జరిగింది. ఇప్పుడు కూడా 2,3 వానలకే ఆ ప్రాంతాలలోని కాలనీలన్ని మునిగిపోయిన పరిస్థితులు కనపడ్డాయి. మల్కాజ్‌గిరిలోని బండచెరువు నుండి ఇంకొక చెరువుకు అక్కడ నుండి లాలాపేట ప్రాంతాలు కూడా మునిగిపోవడం జరిగింది. గతంలో చెరువులు, నివాస ప్రాంతాలకు మధ్య ఉన్న నాలాలు బ్లాక్ కావడం వలన నీరు కాలనీలలోకి వస్తున్న విషయం తెలిసినప్పటికీ ఈ సమస్యను ఎందుకు పరిష్కరించలేదు? రాబోయే రోజుల్లో ఇటువంటి పరిస్థితులు రాకుండా డీసిల్టింగ్, కెనాల్స్ నుండి నీరు ఒక ట్యాంక్ నుండి ఇంకొక ట్యాంకుకు పోయే విధంగా మరియు నాలాలను పునరుద్ధరించాలని కోరుతున్నాను. చాలా కాలం నుండి చెరువుల ప్రక్కన ఇండ్లు కట్టుకొని నివసిస్తున్న ప్రజల పరిస్థితి ఏమిటి? వానలు కురిసినప్పుడు మురుగు నీరు త్రాగునీరులో కలిసి 4 రోజుల దాకా వాసనలు వస్తున్నాయి, ప్రజలు ఆ నీరు త్రాగి అనారోగ్యం పాలౌతున్నారు. ప్రజలకు వైద్యసేవలు అందించడంతోపాటు వీటికి సంబంధించి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. వచ్చే సంవత్సరం కూడా ఈ విధంగానే ఒకేసారి పెద్ద వానలు వస్తాయని అందరూ భావిస్తున్న కారణంగా ముందస్తు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ ఎమ్.ఎస్. ప్రభాకర్‌రావు:-** నాలాలు ఆక్రమణలకు గురైనందున ఇటువంటి సమస్యలు వస్తున్నాయని మంత్రిగారు తెలిపారు. దాదాపు 4,5 సంవత్సరాల నుండి ఈ విషయాల గురించి చర్చించుకుంటున్నాము. ఆక్రమణలకు గురైన నాలాలను ఎన్నింటిని గుర్తించారు? ఎందుకు వాటిని తొలగించడం లేదు? వీటికి సంబంధించి తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నేడు హైదరాబాదులో దాదాపు 9,389 కిలోమీటర్లమేర బిటి రోడ్లు ఉన్నాయి. ఈ బిటి రోడ్లకు నాణ్యత ఉండదు. చిన్న వర్షానికే ఈ రోడ్లు దెబ్బతింటాయి. సిటీ మొత్తం వైట్ ట్యాపింగ్ రోడ్లు వేయడానికి ఏమన్నా ప్రతిపాదనలు ఉన్నాయా? దాదాపు రూ. 500 కోట్లు రోడ్ల మరమ్మతుల కోసం కావాలని కమీషనర్ గారు ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. అంత డబ్బు మున్సిపల్ కార్పొరేషన్ వారి దగ్గర లేదు. ప్రభుత్వం స్పెషల్ గ్రాంట్ ఇచ్చి నగర వాసుల ఇబ్బందులను తొలగించే విధంగా ఒక ప్రకటన చేస్తారని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ టి. భానుప్రసాద రావు (స్థానిక సంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, ఇనార్బిట్ మాల్ దగ్గర దుర్గం చెరువులోకి నీరు వెళ్లడానికి కొన్ని ముఖ్యమైన డ్రెయిన్ పాయింట్స్ ఉన్నాయి. అవన్నీ మూసుకుపోవడం వలన రోడ్ల పైన నీరు నిలిచే పరిస్థితి ఏర్పడుతోంది. దీని వలన కావూరి హిల్స్‌కు వెళ్లే వాహనాలన్నీ ఆగిపోయి వాహనదారులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనెక్టింగ్ నాలాలను బాగుచేయించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ నారదాసు లక్ష్మణరావు (స్థానిక సంస్థలు - కరీంనగర్):-** అధ్యక్షా, 79వ డివిజన్‌లోని హిమాయత్ నగర్‌లో అశోక్ నగర్ నుండి హిమాయత్ నగర్ మీదగా ఒక నాలా ప్రవహిస్తూ ఉంది. నాలా ఒకవైపు ఆక్రమణలకు గురి కావడం వలన వానలు వచ్చినప్పుడు ఎడమ వైపు ఉన్న ఇండ్లలోకి నీరు చేరడం జరుగుతోంది. చాలా రోజుల నుండి ఆ డివిజన్‌లోని ప్రజలు దాదాపు 20 సంవత్సరాల నుండి రిటైనింగ్‌వాల్‌కట్టించమని పోరాడుతున్నారు. 79వ డివిజన్‌లో రిటైనింగ్ వాల్ కట్టడానికి వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి (ఉపాధ్యాయ నియోజక వర్గం – మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ మరియు కరీంనగర్):–** అధ్యక్షా, హైదరాబాదులోని ప్రజలు ఎక్కువగా విద్యుత్ సౌధ నుండి పంజాగుట్ట చౌరస్తా వరకు ప్రయాణిస్తూ ఉంటారు. అక్కడ కెసిపి జంక్షన్ వద్ద బిటి రోడ్డుని సిమెంట్ రోడ్డుగా మార్చడం వలన కొంత పురోగతి కనపడింది. అదే విధంగా మోడల్ హౌజ్ దగ్గర, జలగం వెంగళరావు పార్కు నుండి వస్తున్న వరద ఉధృతంగా ఉంటుంది. అక్కడ ఎన్నో సార్లు మరమ్మతులు చేయించినప్పటికి ట్రాఫిక్ జామ్ మాత్రం తగ్గడం లేదు. అటువంటి సమస్య పునరావృతం కాకుండా శాశ్వతంగా పరిష్కరించాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

جناب سید امین الحسن جعفری (Janab Syed Aminul Hasan Jafri): اس کے تین حصے ہیں Old GHMC area ہے 2000ء میں Flash floods آئے تھے اس وقت Kirloskar کمیٹی کو نالوں کی widening کے لئے deepening کے لئے سروے کا کام دیا گیا تھا۔ encroachment کی برخواستگی کے لئے Kirloskar کمیٹی کی رپورٹ آنے کے بعد 2007ء میں بلدیہ کو GHMC میں تبدیل کیا گیا اس کے بعد اس کے بڑے ہوئے علاقہ کیلئے ایک private consultancy کو سروے کا کام دیا گیا۔ GHMC کے حدود اور اس کے حدود کے باہر جو نالے آرہے تھے اس کی widening and deepening کی سفارش کے ساتھ رپورٹ دی گئی ۔ اس کے لئے آپ کو جو دوسری رپورٹ آئی اوایمس بول کر consultancy سے اس کا 6300 crores ہوگا، وہ آج سے آٹھ نو سال پہلے اور Kirloskar کمیٹی کے اوپر action ہوا جو Central Government funds آرہے تھے JNNURM کے through اس کو take up کیا گیا تھا مگر اب تک مگر وہ کام نہیں ہوئے، اور old MCH میں complete نہیں ہوئے ہیں، اور out side GHMC limits میں ان نالوں کا کام آج تک شروع نہیں ہوا، اور تیسری چیز یہ ہے کہ صاحب old city کے اندر موجودہ strom water drain network بہت پرانہ تھا اس سے sewerage line کو بھی ملا دیا گیا تھا تو اس کی remodeling اور modernisation کا کام take up ہوا تھا اور old city package میں 50% بھی کام نہیں ہوا 2007 میں اس کو take up کیا گیا اور تین سال میں ختم کرنے کا نشانہ مقرر کیا تھا لیکن وہ نہیں ہوا۔ 2010 کی جگہ 2017 آ گیا صاحب ۔ نالوں اور lakes encroachments ہیں، اور آپ rainfall کا pattern دیکھ رہے ہیں۔ تو ایسے میں پرانے شہر کے اندر 2000 سے آج تک جو بارش ہو رہی ہے اب تو یہ چند گھنٹوں میں پورے season کی بارش ہو رہی ہے، اور جو بھی encroachments ہیں اس کو ہٹانا چاہئے۔ old city package کے تحت اور Kirloskar کمیٹی اور voyant کمیٹی recommendations کو take up کرنا چاہئے میں سمجھتا ہوں کہ یہ project cost ایک اندازہ کے مطابق 10,000 crores یا تھوڑا سا زیادہ ہوگا۔

**శ్రీ కర్నె ప్రభాకర్:–** అధ్యక్షా, హైదరాబాద్‌లో ఉప్పల్ నుండి ఎల్.బీ.నగర్‌కు ఉన్న రహదారి ముఖ్యమైన ప్రధాన రహదారి. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వారు, ఉమ్మడి ఖమ్మం జిల్లా వారు, ఉమ్మడి నల్గొండ జిల్లాలకు చెందిన వారు సికింద్రాబాద్ రావాలన్నా, అదే విధంగా సభ్యులు సెక్రటేరియట్‌కు, అసెంబ్లీకి రావాలన్నా దాదాపుగా అదే రోడ్‌ను ఉపయోగిస్తున్నారు. గతంలో ఉన్న జనాభాను దృష్టిలో పెట్టుకొని నాలాలను ఏర్పాటు చేశారు. కానీ నేడు జనాభా పెరగడం వలన అప్పటి నాలాల డిజైనింగ్ ఇప్పుడు సరిపోవడం లేదు. మంత్రిగారితో కలిసి నేను ప్రయాణిస్తున్నప్పుడు వారు నాతో ఈ విధంగా అన్నారు. రోడ్డు ప్రక్కన సర్వీసు రోడ్లను పూర్తిగా హోటల్ వారు, మిగిలిన చిన్న వ్యాపారస్తులు ఆక్రమించుకున్నారని, వాటిని తొలగించాలని, రోడ్డు అంతా ఒక అద్భుతమైన డిజైనింగ్ ఉండాలని, సింగిల్ రోడ్డు కాబట్టి అందరికీ ఇబ్బంది అవుతుందని అటువంటి రోడ్డు అందరికీ ఉపయోగపడాలని ఎవరూ మంత్రిగారికి చెప్పకుండానే వారే చూసి అధికారులను స్వయంగా ఆదేశించడం జరిగింది. అధికారులు దాని మీద ఇంత వరకు సీరియస్‌గా ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఈ మధ్యకాలంలో మేయర్ గారితో కలిసి నేను పర్యటించినప్పుడు ఎక్కడెక్కడ ఆక్రమణలు జరిగాయి, ఎక్కడ నాలాలకు ఇబ్బంది అవుతుంది మొదలగు విషయాలకు సంబంధించి అక్కడ ఉన్న జోనల్ మున్సిపల్ కమీషనర్ గారిని తీసుకెళ్లి మేము చూపించడం జరిగింది. వారం రోజుల్లో పని పూర్తి చేస్తామన్నారు. దురదృష్టకరమైన విషయమేమంటే ఆ హోటల్స్ తీసివేయకపోగా హలీమ్‌ను తయారు చేసే బట్టీలను కూడా ఏర్పాటు చేసుకున్నారు. సర్వీసు రోడ్ల నుండి ఆక్రమణలను తొలగించి, ఆ రోడ్లు అందరికీ ఉపయోగపడే విధంగా మరియు నాలాలకు ఎటువంటి ఇబ్బందులు ఏర్పడకుండా చూడాలని తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ కె. తారక రామారావు:–** అధ్యక్షా, తెలంగాణ జనాభాలో దాదాపు 4వ వంతు జనాభా హైదరాబాదులోనే నివసిస్తున్నారు. మొన్నీ మధ్య హైదరాబాదులో cloud bursting వల్ల అత్యధిక వర్షపాతం, దాదాపు నెల మొత్తంలో కురిసే వర్షం రెండు గంటల్లోనే కురిసిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. ఈ కారణాల వలన కొంత ఇబ్బందులు ఏర్పడిన

మాట వాస్తవం. సభ దృష్టికి మరియు సభ ద్వారా ప్రజల దృష్టికి తీసుకురావలసిన అంశాలు కొన్ని ఉన్నాయి. హైదరాబాదులో ఉన్న సివరేజ్, డ్రైనేజ్ వ్యవస్థ యొక్క సామర్థ్యం, సమస్యలు ఒక్క రాత్రిలో ఉత్పన్నం అయినవి కావు. గంటకు రెండు సెంటీమీటర్ల వాన కంటే ఎక్కువ పడితే హైదరాబాదులో ప్రస్తుతం ఉన్న డ్రైనేజికి గానీ, స్టార్మ్ వాటర్ డ్రైనేజీకి తట్టుకునే సామర్థ్యం లేదు. మొత్తం 9,000 కిలో మీటర్ల రహదారి ఉందని సభ్యులు శ్రీ రామచంద్రరావు గారు చెప్పింది వాస్తవం. 9,000 కిలో మీటర్ల రహదారి ప్రక్కన 9,000 కిలో మీటర్ల స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ ఉండాలి అది లేదు. కేవలం 1,221 కిలో మీటర్లకు మాత్రమే ఉంది. రోడ్డు ప్రక్కన ఉండాల్సిన స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్‌తోపాటు ప్రైమరీ స్టార్మ్ వాటర్ డ్రెయిన్స్ 390 కిలో మీటర్ల వరకు ఉన్నాయి. ఇవి ఆక్రమణలకు గురైనవని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కిర్లోస్కర్ కమిటీ, Voyant అనే సంస్థ వీటి గురించి అధ్యయనం చేసినప్పుడు వేల సంఖ్యలో వీటి మీద ఆక్రమణలు జరిగాయని తెలిపాయి. అది వాస్తవం. కళ్లున్న ఎవరికైనా కనపడుతుంది అధ్యక్షా. ఒక్కరోజులోనే, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాతనో, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనో జరిగిన ఆక్రమణలు కావు. దశాబ్దాలుగా, ఎన్నో సంవత్సరాలుగా, గత ప్రభుత్వాల నుండి పరంపరగా జరిగిన పనులు. ఇందులో ఒక్క ప్రభుత్వాన్ని గానీ, ఒక వ్యక్తిని గానీ ఇంకొకరిని గానీ నేను నిందించడం లేదు. ఈ మూడు సంవత్సరాల కాలంలో కొత్తవి రాలేదని కూడా నేను చెప్పను. దశాబ్దాలుగా జరుగుతున్నది ఈ కార్యక్రమం.

సభ్యులు ఎమ్.ఎస్. ప్రభాకర్ గారు చెప్పినట్లుగా వర్షం నీరు రోడ్ల మీదకు వచ్చి నిలువ ఉండటం వల్ల రోడ్లు దెబ్బతింటున్నాయన్నారు. అది వాస్తవం ఎందుకంటే నీరు, తారు శత్రువులు. నీరు వచ్చిందంటే తారు నిలవదు, రోడ్లన్ని కొట్టుకుపోతాయి. రోడ్లను మరమ్మతులు చేయిస్తున్నప్పటికీ రోడ్లు ఉండటం లేదు, ప్రజలు కొంత ఇబ్బందులు పడుతున్న మాట కూడా వాస్తవం.

అయితే, ఈ నాలాల ఎన్‌క్రోచ్‌మెంట్స్ మీద ఏం చేస్తున్నారు? శాశ్వతమైన పరిష్కారాలేంటని గౌరవ సభ్యు లందరూ కూడా ఆవేదన వెలిబుచ్చారు. భవిష్యత్తులో ఈ సంఘటనలు పునరావృతం కాకుండా ఏం చేస్తారని కూడా అడిగారు. అధ్యక్షా, గత సంవత్సరం నుండి ఏమి నేర్చుకు న్నారని కూడా సభ్యులు శ్రీ రామచంద్ర రావు అడిగారు. గత సంవత్సరానికీ, ఈ సంవత్సరానికీ మేము కొన్ని చర్యలు తీసుకోవడం వల్ల కొంత పరిస్థితి మెరుగు పడింది. సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి గారు మాట్లాడుతూ, కేసీపీ జంక్షన్ గురించి ప్రస్తావించారు. సభ్యులు ప్రస్తావించిన దాని గురించి ఒక ఉదాహరణకు మాత్రమే చెబుతున్నాను. కేసీపీ జంక్షన్ గానీ, ఇంకా చాలా చోట్ల గానీ.. రకరకాల స్ట్రాటజీస్‌తో.. కొన్ని చోట్ల వైట్ టాపింగ్ చేయడం, సిమెంట్ కాంక్రీట్ స్ట్రక్చర్ వేసి అక్కడ నీళ్ళు నిలిచినా ఇబ్బంది లేకుండా చేయడం, శాశ్వత మైన కొన్ని పరిష్కారాలు చేయడంతో జంక్షన్ వద్ద కేసీపీ సమస్య కూడా తీరింది. అదేరకంగా, ఎక్కడెక్కడైతే రోడ్డు, మళ్ళీ మళ్ళీ దెబ్బతింటోందో, నీరు ఇంకడానికి మార్గం లేని పరిస్థితి ఉందో అటువంటి 45 చోట్ల పేవర్ బ్లాక్స్ అని పెట్టాం. అధ్యక్షా, అల్టిమేట్ సొల్యూషన్ అనేది కేవలం ఒక్క చర్యతో రాదు. This is a multi knotty problem. కాబట్టి, ఈ సమస్య పరిష్కారానికి బహుముఖమైన వ్యూహం అనుసరించాల్సి ఉంటుంది. దానిలో భాగంగా జాఫ్రీ గారు చెప్పినట్లు Naalas widening చేయాల్సి ఉంటుంది. Deepening చేయాల్సి ఉంటుంది, Engineering solutions కనుక్కోవాల్సి ఉంటుంది. ఇంతకు ముందు నేను చెప్పినట్లు రూ.300కోట్లు మంజూరు చేశాం. ఆ పనులు కూడా ప్రారంభించబోతున్నాం. దానితోపాటుగా గౌరవ సభ్యులు శ్రీ రామచంద్ర రావు గారు అడిగారు. మల్కాజ్‌గిరి అల్వాల్ ప్రాంతాలలో పోయిన సంవ త్సరం వర్షం వచ్చింది. అదే ప్రాంతాల్లో ఈ సంవత్సరం కూడా ఇబ్బంది కలిగింది. అన్నారు. అది వాస్తవం అధ్యక్షా. నేను కూడా అంగీకరిస్తున్నాను. సమస్య ఎందుకొచ్చిందంటే, ఇక్కడ నేనొక మాట కూడా చెప్పాలి. హైదరాబాదు మహానగరంలో ప్రస్తుతం మా దగ్గరున్న లెక్కల ప్రకారం 185 చెరువులున్నాయి. అయితే ఈ చెరువుల్లో ఎఫ్.టి.ఎల్.ను అతిక్రమించి చేసిన నిర్మాణాలు కూడా ఉన్నాయి. నాలాల మీద, చెరువుల్లో ఉన్న ఆక్రమణలను మేము కూల

గొట్టడానికి వెళ్ళడం, వెంటనే వారు కోర్టుకు వెళ్ళి స్టే తెచ్చుకోవడం ఇలా రకరకాలుగా జరుగుతోంది. ఒక సమస్య సింపుల్‌గా కేవలం డబ్బులతోనో, కేవలం ఒక చర్యతోనో ప్రజలకు ఉపశమనం లభిస్తుంది అనేందుకు అవకాశం లేదు. ఇది జటిలమైన సమస్య. అయినప్పటికీ, మల్కాజ్‌గిరిలో, ఇందాకవారడిగారు.. అక్కడ ఒక నాలా ఉంది. నాలా పేరు ఎగ్జాక్ట్‌గా నా దగ్గర లేదు గానీ, ఆ నాలా కొన్ని చోట్ల కేవలం 2 మీటర్లు, 1 మీటరు మాత్రమే వెడల్పు ఉంది. నిజానికి అక్కడ స్టడీస్ ప్రకారం చూస్తే, 9 మీటర్ల వెడల్పు ఉంటే గానీ అక్కడ ఆ సమస్య శాశ్వతంగా పరిష్కారం కాదు. 9 మీటర్ల వెడల్పు చేయాలని సంకల్పించాము.

11.00 ఉ. దాదాపు 300 అక్రమ నిర్మాణాలను తొలగించడానికి రూ.100 కోట్లను మంజూరు చేయడం జరిగింది. ఈ విషయంలో కిర్లోస్కర్ కమిటీ సమర్పించిన రిపోర్టు ప్రాక్టికల్‌గా లేదని కనుగొనడం జరిగింది. వారు బఫర్ జోన్లను కూడా లెక్కలోనికి తీసుకుని, మొత్తం 28,000 నిర్మాణాలను తొలగించడానికి రికమండ్ చేశారు. ఆ విధంగా మొత్తం నిర్మాణాలను తొలగించడానికి కొన్ని ఇబ్బందులు ఉంటాయి. అంత సులువైన పని కాదు. అయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారి స్థాయిలో ఒక గొప్ప నిర్ణయం తీసుకున్నాము. నాలాల మీద నివసించడానికి ఎవరూ ఇష్టపడరు. అలాంటి పేద ప్రజలకు నష్టపరిహారం చెల్లించడానికి ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిర్ణయం తీసుకోవడం జరిగింది. అక్కడ నివసించే ప్రజలకు కొంత ఉపశమనం కలిగించే విధంగా నిర్ణయం తీసుకున్నాము. వారు లీగల్‌గా ఉన్నా, ఇల్లీగల్‌గా ఉన్నా, వారికి నష్టపరిహారం చెల్లించడానికి నిర్ణయం తీసుకున్నాము. పట్టా ఉంటే ఒక విధంగా, లేనివారికి మరొక రీతిలో ఈ నష్టపరిహారం చెల్లింపు ఉంటుంది. రకరకాలుగా పరిష్కార మార్గాలు అన్వేషించి, వారికి డబ్బు చెల్లించడం జరుగుతుంది.

అదే విధంగా పంజాగుట్ట మోడల్ హౌస్ ప్రాంతం గురించి గౌరవ సభ్యులు శ్రీ పాతూరి సుధాకర్‌రెడ్డి గారు చెప్పారు. అక్కడ జలగం వెంగళరావు పార్కు దగ్గర నుండి నీరు వస్తుంది. దానిని పూర్తి స్థాయిలో మళ్లించడానికి అవకాశం లేదు. దాని కొరకు రూ.3 కోట్లను మంజూరు చేయడం జరిగింది. అది ప్రధానమైన రహదారి కావడంతో, ట్రాఫిక్ పోలీసులతో సమన్వయం చేసుకోవలసి ఉంటుంది. ట్రాఫిక్‌ని మరలించడానికి అక్కడ ప్రత్యామ్నాయ దారులు కూడా లేవు. అయినప్పటికీ యుద్ధ ప్రాతిపదికన ఆ పనులు చేయబోతున్నాము.

అలాగే గౌరవ సభ్యులు శ్రీ టి. భానుప్రసాదరావుగారు దుర్గం చెరువు గురించి చెప్పారు. బయోడైవర్సిటీ మరియు దుర్గం చెరువు క్రింద ఉన్న మల్కంచెరువు దగ్గర ఆక్రమణల వలన ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అక్కడ కేవలం ఫీడర్స్ బ్లాక్ అయినాయి, వాటిని తొలగిస్తే సరిపోతుందని వారు చెప్పారు. దానికి సంబంధించి మా వద్ద పూర్తిస్థాయి సమాచారం ఉంది. అక్కడ 7/ 2.5 మీటర్ల నాలా ఉంది. దానిని పూర్తి స్థాయిలో పునరుద్ధరించవలసి ఉంది. దానిని కూడా చేపట్టబోతున్నాము. అదే రకంగా దుర్గం చెరువు క్రింద ఉన్న మల్కం చెరువు దగ్గర కూడా అదే రకమైన సమస్య ఉంది. అక్కడ నాలాను విస్తరించవలసి ఉంది. దానిని కూడా చేపట్టబోతున్నామని మనవి చేస్తున్నాను. అలాగే గౌరవ సభ్యులు శ్రీ నారదాసు లక్ష్మణరావుగారు అశోక్‌నగర్, హిమాయత్‌నగర్ నాలాల సమస్య గురించి చెప్పారు. అశోక్‌నగర్ నాలా పైన చాలా ఆక్రమణలు ఉన్నాయి. కిర్లోస్కర్ కమిటీ కూడా దానిగురించి పేర్కొన్నారు. ఇది కొంచెం జటిలమైన సమస్యే అయినప్పటికీ, ప్రభుత్వం దానిని కూడా పరిష్కరించే ప్రయత్నం చేస్తుందని తెలియజేస్తున్నాను.

గౌరవ సభ్యులు శ్రీ జాఫ్రీగారికి మరియు ఎంఐఎం శాసన సభ్యులకు నేను ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎందుకంటే వారు అక్కడ నిలబడి, నిబద్ధతతో నాలాల మీద ఉన్న ఆక్రమణలను తొలగించారు. తద్వారా జరిగిన ఒక మంచి విషయం ఏమిటంటే ఈ మధ్య కురిసిన భారీ వర్షాల వలన నగరంలో అనేక చోట్ల వరదలు వచ్చి, ఇబ్బందులు ఎదురైనాయి కాని, పాత బస్తీలో అంత తీవ్రమైన సమస్యలు ఏర్పడలేదు. అక్కడ మాత్రం సమస్య చాలా తక్కువ స్థాయిలో ఉంది. ఆ ప్రాంత ప్రజాప్రతినిధులు రాజకీయాలకు అతీతంగా, చిత్తశుద్ధితో నిలబడి, అధికారులతో పూర్తిగా

సహకరించి , సమస్యను పరిష్కరించే దిశగా వారు కృషి చేసినందుకు అభినందనీయులు. అదే స్పూర్తిని అందరమూ చూపినట్లయితే తప్పకుండా ఈ సమస్యను పరిష్కరించుకోవచ్చునని తమరి ద్వారా నేను గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ కర్నె ప్రభాకర్‌గారు కూడా నాలాల సమస్య ఇంకా పరిష్కారం కాలేదన్నారు. సంబంధిత అధికారులు ఇక్కడే ఉన్నారు. తప్పకుండా ఆ సమస్యను కూడా పరిష్కరిస్తాము. ఇక్కడ అతి ముఖ్యంగా చెప్పవలసింది ఏమిటంటే రాజకీయాలకు అతీతంగా, చిత్తశుద్ధితో అందరం కలిసి సంకల్పం చేసినట్లయితే సమస్య పరిష్కారానికి మార్గాలు లభిస్తాయి. అందుకు అందరి సహకారం కావలసి ఉంటుందని, తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## రాష్ట్రంలో ఆయిల్‌పామ్ సాగుకు ప్రోత్సాహం

ప్రశ్న నెం.2341(9)

శ్రీ బలసాని లక్ష్మీనారాయణ, డా. పల్లా రాజేశ్వర రెడ్డి, ఎం.ఎల్.సి.లు:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు క్రింద ఉన్న ప్రాంతం వివరాలు ఏమిటి ;

(ఆ) రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుని మరింతగా అభివృద్ధి పరచాలని నిర్ణయించిన విషయం వాస్తవమేనా;

(ఇ) అయితే, ఆ వివరాలేమిటి ;

(ఈ) ఈ విషయంలో తీసుకుంటున్న చర్యలేమిటి ?

గౌరవ వ్యవసాయ శాఖ మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి):- (అ)

| వరుస సంఖ్య | జిల్లా | ప్రాంతం (హెక్టార్లలో) | ప్రాంతం (ఎకరాలు) |
|---|---|---|---|
| 1 | ఖమ్మం | 4465.09 | 11200 |
| 2 | కొత్తగూడెం | 10052.08 | 25200 |
| 3 | నల్గొండ | 80.17 | 200 |
| 4 | సూర్యాపేట | 734.38 | 1835 |
| | మొత్తం | 15331.72 హెక్టార్లు | 38435 ఎకరాల పై చిలుకు |

(ఆ) అవునండీ.

(ఇ) రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధిపై ఒక సవివరమైన నివేదికను సభా సమక్షంలో ఉంచడమయింది.

(ఈ) రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తీసుకున్న చర్యలపై ఒక సవివరమైన నివేదికను సభా సమక్షంలో ఉంచడమయింది.

## రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధిపై వివరాలను తెలియజేసే నివేదికను సభా సమక్షంలో ఉంచడమయింది

ఆయిల్ పామ్ క్రింద కొత్త ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి, మొక్కల పెంపకం సామగ్రి, పాత తోటల నిర్వహణ, అంతర్ పంటల ఇన్‌పుట్‌లు, బోరుబావుల కోసం కేంద్ర ప్రభుత్వం సబ్సిడీని పెంచింది.

తెలంగాణ రాష్ట్ర సూక్ష్మ సాగునీటి ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ బిందు సేద్యానికి అదనపు సబ్సిడీని సమకూర్చుతున్నది.

రాష్ట్రంలో కొత్త ప్రాంతాన్ని అభివృద్ధి చేయడానికి గ్రామీణ స్థాయిలో సమగ్ర అవగాహన, శిక్షణా కార్యక్రమాలు, బైక్ ర్యాలీలు మున్నగువాటిని నిర్వహించడమయింది.

ప్రస్తుతమున్న 4 జిల్లాలు కాకుండా తెలంగాణ రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో ఆయిల్ పామ్ సాగును అభివృద్ధి పరచడానికి భారత ఆయిల్ పామ్ పరిశోధనా సంస్థ (ఐఐఓపిఆర్) ద్వారా కొత్త సామర్థ్య ప్రాంతాన్ని గుర్తించడానికి, సాధ్యాసాధ్యతలను అధ్యయనం చేయడం.

## రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తీసుకున్న చర్యల విషయాలను తెలియజేసే నివేదికను సభా సమక్షంలో ఉంచడమయింది

మొక్కల పెంపక సామాగ్రిపై సబ్సిడీని హెక్టారుకి రూ.8,000/- నుండి రూ.12,000/-ల వరకు 85 శాతానికి సబ్సిడీని పెంచడమయింది.

రైతుకి చెందిన 25 హెక్టార్ల నుండి పూర్తి భూమి కమతానికి సబ్సిడీని వినియోగించుకోవడానికి ప్రాంతం పరిమితిని పెంచడమయింది.

4 సంవత్సరాల ఉత్పాదన కాలంలో నిర్వహణా వ్యయాన్ని హెక్టారుకు సంవత్సరానికి రూ.4,000/–ల నుండి హెక్టారుకు సంవత్సరానికి రూ.5000/–లకు పెంచడమయింది.

అంతర్ పంటల కోసం సహాయాన్ని హెక్టారుకు ఏడాదికి రూ.3,000/– నుండి హెక్టారుకు ఏడాదికి రూ.5,000/–లకు పెంచడమయింది.

బోరుబావుల కోసం సహాయాన్ని ఒక్కో యూనిట్ రూ.25,000/– ల నుండి ఒక్కో యూనిట్ రూ.50,000/– లకు పెంచడమయింది.

ఈ క్రింది సహాయంతో ఆయిల్‌పామ్ రైతులకు బిందు సేద్యాన్ని మంజూరు చేయడం (తెలంగాణ రాష్ట్ర మార్గదర్శకాల ప్రకారం)

- ఎస్‌సి/ఎస్‌టి కేటగిరి రైతులకు 100 శాతం సహాయం
- బిసి కేటగిరి రైతులకు 90 శాతం
- ఇతర కేటగిరీల రైతులందరికి 80 శాతం

భారత ఆయిల్ పామ్ పరిశోధనా సంస్థ ద్వారా కొత్త సామర్థ్య ప్రాంతాన్ని గుర్తించడాన్ని ప్రారంభించడమయింది. ప్రక్రియ కొనసాగుతున్నది.

**శ్రీ బలసాని లక్ష్మీనారాయణ (స్థానిక సంస్థలు – ఖమ్మం):–** అధ్యక్షా, ముందుగా గౌరవ ముఖ్యమంత్రిగారికి ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుకోవలసి ఉంటుంది. మన రాష్ట్రంలో ఏకైక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఖమ్మం-భద్రాద్రి జిల్లా అశ్వారావుపేటలో ఉంది. అనేక సంవత్సరాల నుంచి ఆయిల్ పామ్ రైతులు ఇబ్బంది పడుతున్నారు. గతంలో శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారు ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నారు. వారు రైతాంగానికి పూర్తి స్థాయిలో సహాయపడాలి, రైతాంగానికి ఆయిల్ పామ్ క్రషింగ్ చేసుకోవడానికి ఒక ఫ్యాక్టరీ అవసరం అనే ఆలోచనతో గత పది సంవత్సరాలుగా అనేక ప్రయత్నాలు చేసినప్పటికీ, ఎన్నో అడ్డంకులు వచ్చాయి. కాని మన తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తరువాత ఈ విషయాన్ని ముఖ్యమంత్రిగారి దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అదే విధంగా మన వ్యవసాయ శాఖమంత్రిగారు కూడా ఎంతో అనుభవం ఉన్న వ్యక్తి. వారు కూడా స్వయంగా ఆ ప్రాంతానికి వచ్చి, రైతులు పడుతున్న ఇబ్బందులను చూశారు. అక్కడ క్రషింగ్ ఫ్యాక్టరీ ఉన్నప్పటికీ అది పాతబడిపోయి, గంటకు 20 టన్నుల క్రషింగ్ చేయవలసింది, కేవలం 15 టన్నుల క్రషింగ్ మాత్రమే చేయడం చూసి, వెంటనే రూ.20 కోట్లు మంజూరు చేసి, అత్యాధునికమైన టెక్నాలజీతో దానిని పునర్నిర్మాణం చేయడం వలన, నేడు గంటకు 30 టన్నుల చొప్పున రోజుకు 600 టన్నుల క్రషింగ్ జరిగేవిధంగా ఈ ప్రభుత్వం చర్యలు తీసుకున్నది. అందుకు నేను ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుకుంటున్నాను. ఇందుకు కృషిచేసిన మా జిల్లా మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారికి కూడా ఈ సందర్భంగా నేను కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను.

ఈ సందర్భంగా నేను మనవి చేసేది ఏమిటంటే పామ్ ఆయిల్‌ను 24 గంటలలోపు క్రషింగ్ చేయనట్లయితే, పంట పాడైపోతుంది. గతంలో రెండు రోజుల పాటు క్రషింగ్ కొరకు ఎదురుచూసే పరిస్థితి ఉండేది. అలాగే నేడు అశ్వారావుపేట మండలం, దమ్మపేటలో ఒక ఫ్యాక్టరీని 2015 ఏప్రిల్‌లో మొదలుపెట్టి, ఒక సంవత్సరం తిరిగే సరికి 2016 ఏప్రిల్ 26వ తారీఖున క్రషింగ్ కూడా మొదలుపెట్టడం జరిగింది. గంటకు 30 టన్నుల సామర్థ్యంతో, రోజుకు 600 నుంచి 700 వందల టన్నుల క్రషింగ్ అక్కడ జరుగుతున్నది. నాకు తెలిసినంతమటుకు ఇది ఇండియాలోనే అత్యాధునికమైన ఫ్యాక్టరీ అని మనవి చేస్తున్నాను. ఎక్కడా లేని విధంగా మలేషియా టెక్నాలజీని ఈ ఫ్యాక్టరీలో ఉపయోగించడం జరుగుతున్నది. నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాల్లోని 35,000 ఎకరాలలో, సుమారుగా 6,000 మంది రైతులు ప్రయోజనం పొందే విధంగా ఈ రోజు అక్కడ ఫ్యాక్టరీ నడుస్తున్నది. అంతేకాకుండా ప్రభుత్వం అనేక సబ్సిడీలు ఇచ్చి, రైతులను ప్రోత్సహించడం జరుగుతున్నది. బిందు సేద్యానికి ఎస్సీ, ఎస్టీలకు వందశాతం సబ్సిడీ, ఇతర వర్గాలకు 80, 90 శాతం చొప్పున ఇవ్వడం జరుగుతున్నది. మా దగ్గరకు మొన్న మంత్రి శ్రీ జగదీశ్‌రెడ్డిగారు కూడా రావడం జరిగింది. వ్యవసాయంలో

అత్యాధునికమైన విధానాలను తీసుకురావడం జరిగింది. గోమూత్రంతో కూడా వ్యవసాయాన్ని చేసి, ఎరువులను వాడకుండా మంచి దిగుబడి సాధించే దిశగా రైతులను ప్రోత్సహిస్తున్నారు. దీనిని మరింత ముందుకు తీసుకువెళ్లి, ఇతర జిల్లాలకు విస్తరించవలసిన అవసరం ఉంది. ఈ విధంగా రెండు ఫ్యాక్టరీలను పూర్తి స్థాయి సామర్థ్యానికి తీసుకువచ్చినందుకు వ్యవసాయశాఖ మంత్రిగారిని నేను తమరి ద్వారా ప్రత్యేకంగా అభినందిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

**డా. పల్లా రాజేశ్వర్ రెడ్డి (పట్టభద్రుల నియోజకవర్గం - వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఆధునీకరించడం చాలా సంతోషకరమైన విషయంగా నేను భావిస్తున్నాను. దీనిని గురించి మేము కూడా గత సంవత్సర కాలంగా అధ్యయనం చేయడం జరిగింది. ఆయిల్ పామ్ సాగును మరింత ఎక్కువగా ప్రోత్సహించవలసిన అవసరం ఉందని మనవి చేసుకుంటున్నాను. వరి, మొక్కజొన్న వంటి పంటలవలె కాకుండా, దీనికి నీటి అవసరం ఎక్కువగా ఉండదు. రెండవ అంశం కోతుల బెడద. ఈ పంటకు అలాంటి ప్రమాదం లేదు. ఆయిల్‌పామ్ పంటల జోలికి కోతులు వెళ్లవు. ప్రస్తుతం ఇస్తున్న సబ్సిడీలను పెంచి, ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించవలసిన అవసరం ఉందని మేము భావిస్తున్నాము. అందు కొరకు ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా తెలుపవలసిందిగా తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

రెండవ అనుబంధ ప్రశ్న ఏమిటంటే ఈ మధ్య కొత్తగా పెట్టిన ఫ్యాక్టరీలో 270 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించినట్లు మాకు తెలిసింది. అయితే స్థానిక వ్యక్తులకు ఎక్కువగా అవకాశాలు రాలేదని మా దృష్టికి వచ్చింది. ఆ ప్రాంతంలో గిరిజన యువకులకు అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్ రంగాలలో వారికి, అవసరమైతే శిక్షణను ఇప్పించి, ఉద్యోగ అవకాశం కల్పించవలసిందిగా కోరుతున్నాను. అటువంటి చర్యలు ఏమైనా ప్రభుత్వం చేపడుతున్నదా అని ఈ సందర్భంగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

**శ్రీ పూల రవీందర్ (ఉపాధ్యాయ నియోజకవర్గం- వరంగల్, ఖమ్మం మరియు నల్గొండ):-** అధ్యక్షా, ఆయిల్‌పామ్ అనేది తక్కువ నీటితో, ఎక్కువ పంటను పండించుకునే అవకాశం ఉంది. దీనికొరకు ముఖ్యమంత్రిగారు మరియు వ్యవసాయ శాఖ మంత్రిగారు ప్రత్యేక దృష్టిని పెట్టడం అభినందనీయం అని మనవి చేసుకుంటున్నాను. అలాగే అధికారులు కూడా రైతుల్లో అవేర్‌నెస్ కల్పించవలసిన అవసరం ఉంది. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలలో ఈ ఆయిల్ పామ్ సాగు ఎక్కువగా ఉంది. నల్గొండ, సూర్యాపేట ప్రాంతాలలో చాలా తక్కువగా ఉంది. తమరి ద్వారా మా గౌరవ మంత్రి శ్రీ జగదీష్‌రెడ్డిగారికి చేసే విజ్ఞప్తి ఏమిటంటే సూర్యాపేట జిల్లాలో ఒక ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసినట్లయితే నల్గొండ, సూర్యాపేట మరియు వరంగల్ ప్రాంతాలకు చేరువలో ఉంటుంది. డ్రిప్ ఇరిగేషన్ విధానం ద్వారా తక్కువ నీటి వినియోగంతో ఎక్కువ పంటను పండించే అవకాశం ఉంటుంది. మరొక విషయం ఏమిటంటే ప్రభుత్వం ఇంత పెద్ద ఎత్తున సబ్సిడీలు కల్పిస్తున్నప్పటికీ, ఆ విషయం రైతులకు తెలియదు. ప్రజాప్రతినిధులకు కూడా అంతగా తెలియని పరిస్థితి ఉంది. కాబట్టి నేను తమరి ద్వారా గౌరవ వ్యవసాయశాఖ మంత్రిగారిని కోరేది ఏమిటంటే మన ముఖ్యమంత్రిగారి ఆలోచనలను రైతులకు పూర్తి స్థాయిలో అందుబాటులోకి తీసుకువెళ్లే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని చెప్పి, తమరి ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి:-** అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ బలసాని లక్ష్మీనారాయణగారు ఖమ్మం జిల్లా వారి స్వంత జిల్లా కాబట్టి, అక్కడి రైతుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి, వాటి పరిష్కారానికి కృషి చేస్తున్నారు. ప్రభుత్వం తీసుకున్న మంచి చర్యలను వారు హర్షించారు. ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ ఆ ప్రాంతానికి రావడానికి ఎక్కువగా కృషి చేసిన వ్యక్తి ఆ నాటి ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తరువాత మన ప్రాంతంలో ఒకే ఒక ఫ్యాక్టరీ అశ్వారావుపేటలో ఏర్పాటయింది. ఆ ప్రాంత రైతులు ఆయిల్ పామ్ పంటను

పండించడానికి ఆసక్తి కనబరిచారు. అక్కడ చాలా బ్రహ్మాండంగా ఆయిల్ పామ్ సాగు జరుగుతోంది. ఇందాక డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లుగా ఆ పంటను కోతి ముట్టదు, అడవి పంది ముట్టదు. ఎటువంటి ప్రమాదమూ ఉండదు. ఆ పంట సాగును ప్రోత్సహించడానికి, మరిన్ని ప్రాంతాలకు విస్తరించడానికి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని నిర్ణయాలు తీసుకున్నది. అందులో భాగంగా అశ్వారావుపేట ఫ్యాక్టరీని రూ.30 కోట్ల వ్యయంతో, 15 టన్నుల కెపాసిటీ నుండి 30 టన్నుల కెపాసిటీకి పెంచడం జరిగింది. దీనికి కారణం శ్రీ తుమ్మల నాగేశ్వరరావుగారు తీసుకున్న చొరవే అని మీ ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. రైతాంగం పండించిన పంట ఎక్కువసేపు ఉంచినట్లయితే అది పాడైపోతుంది కాబట్టి, రూ.90 కోట్ల ఖర్చుతో మరొక ఫ్యాక్టరీని మలేషియా టెక్నాలజీని వినియోగిస్తూ, రైతాంగానికి అందుబాటులోకి తీసుకువస్తున్నాము. 30 టన్నుల సామర్థ్యం నుండి 60 టన్నుల కెపాసిటీతో ఆ ఫ్యాక్టరీని పెట్టాము. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించడం కొరకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. గతంలో 25 హెక్టార్లకు మించితే రైతులకు సబ్సిడీ వచ్చేది కాదు. నేడు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఆ నిబంధనను పూర్తిగా తొలగించాము.

ప్లాంటింగ్ మెటీరియల్ కొరకు గతంలో హెక్టారుకి రూ.8 వేలు ఉండగా, ఇప్పుడు దానిని రూ.12 వేలకి పెంచాము. ఆయిల్ పామ్ చెట్టు పెట్టిన తరువాత మొదటి నాలుగు సంవత్సరాలు ఎటువంటి పంట రాదు. అలా పంట రాని సమయంలో గతంలో ఎకరానికి రూ.4వేలు ఇచ్చేవారు. అంటే నాలుగు సంవత్సరాలకి రూ.16వేల రాయితీ ఇవ్వగా, మన ప్రభుత్వం సంవత్సరానికి రూ.5వేల చొప్పున నాలుగేళ్లకు మొత్తం రూ.20వేలు ఇస్తున్నది.

పంట వచ్చేవరకు ఇంటర్‌క్రాప్ వేసుకోవడానికి హెక్టారుకి రూ.3వేలు ఉండేది. దానిని ఇప్పుడు రూ.5వేలకు పెంచాము. బోర్‌వెల్ వేసుకోవడానికి రూ.25వేలు ఉండగా, దానిని ఇప్పుడు రూ.50 వేలు చేశాము. గౌరవ సభ్యులు శ్రీ పూల రవీందర్‌గారు చెప్పినట్లు దేశంలోనే డ్రిప్ ఇరిగేషన్ కొరకు అత్యంత ఎక్కువ సబ్సిడీ ఇస్తున్న రాష్ట్రం మన తెలంగాణ రాష్ట్రం. మనరాష్ట్రం ఏర్పడిన తరువాత గౌరవ ముఖ్యమంత్రి గారు మొదటి సమావేశంలోనే అధికారులకు డ్రిప్ ఇరిగేషన్ కొరకు ఎక్కువ సబ్సిడీ ఇవ్వాలని, చిన్నకారు, సన్నకారు రైతులను ప్రోత్సహించాలని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలకు గతంలో ఒకటే హెక్టారుకి సబ్సిడీ ఉండేది. ఆ నిబంధనని పూర్తిగా తొలగించి, ఎస్సీ, ఎస్టీలకు వంద శాతం సబ్సిడీని కల్పిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని తమరి ద్వారా గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. అంటే దాదాపు ఒక రైతుకు ఆ విధంగా రూ.6నుండి 7లక్షలు సబ్సిడీ రూపంగా అందుతున్నది. బిసిలకు 90 శాతం సబ్సిడీ. చిన్నకారు, సన్నకారు రైతులు, అన్ని మతాల వారికి ఈ సబ్సిడీని ఇవ్వడం జరుగుతుంది.

ఇంతేకాకుండా ఆయిల్ పామ్ సాగును ఇతర జిల్లాలలో విస్తరించడానికి ప్రభుత్వం సర్వేలు కూడా చేయించడం జరిగింది. యాదాద్రి, సూర్యాపేట, ఆదిలాబాద్, నిర్మల్, మంచిర్యాల్, నిజామాబాద్, కామారెడ్డి, వరంగల్ అర్బన్ అండ్ రూరల్, జనగాం, భూపాలపల్లి, మహబూబాబాద్, కరీంనగర్, జగిత్యాల్, మెదక్, సంగారెడ్డి మరియు సిద్దిపేట వంటి చోట్ల 207 మండలాల్లో ఈ పంట పండించడానికి అవకాశం ఉందని ప్రాథమిక సర్వేలో పేర్కొన్నారు. ప్రభుత్వం ఆ దిశగా ఆలోచన చేసి, ఈ పంటను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకుంటుదని మనవి చేస్తున్నాను.

ఇంతకు ముందు డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు చెప్పినట్లు ఈ పంటకు కోతులనుండిగాని, అడవి జంతువుల నుండి గాని ఎటువంటి ప్రమాదమూ, నష్టమూ ఉండదు. రైతులకు మంచి ఆదాయం సమకూరుతుంది. మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వర రావుగారు తీసుకున్న ప్రత్యేక శ్రద్ధ వలన ఫ్యాక్టరీ ఒక సంవత్సరంలో పూర్తయింది. అంతేకాదు. అత్యధికమైన రికవరీ కూడా వస్తున్నది. ఒకప్పుడు 16, 17 శాతం ఉండేది నేడు అది 21శాతానికి పెరిగింది. దేశంలోనే అత్యధిక రికవరీ గల ఫ్యాక్టరీ మన అశ్వారావుపేటలో ఉన్న ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ. అక్కడ క్రషింగ్ పెరిగింది. లాభాల శాతం పెరిగింది. దానివల్ల రైతులకు మంచి రేటు కూడా ఇస్తున్నాము. ఆ

ప్రాంతంలో ఉన్న నాలుగు జిల్లాలే కాకుండా, డా. పల్లా రాజేశ్వర్ రెడ్డిగారు కోరినట్లు ఇతర జిల్లాలకు కూడా విస్తరిస్తాము.

11.20 ఉ. గౌరవ సభ్యులు పూల రవీందర్ గారు మాట్లాడుతూ, అవేర్‌నెస్ కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఆల్‌రెడీ అక్కడ అవేర్‌నెస్ కార్యక్రమాలు జరుగుతున్నాయి. స్థానిక అధికారులు రైతులతో మీటింగులు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తున్నారు(ఈసందర్భంగా తన చేతిలో ఉన్న ఫోటోలను గౌరవ ఛైర్మన్‌కు చూపించారు). రైతాంగానికి మంచి దిగుబడి/రాబడి వచ్చే పంట కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం రైతులను ప్రోత్సహిస్తోంది. ఆయిల్‌పామ్ పంటకి వడగండ్ల బాధ లేదు, తుఫాను బాధ లేదు, వాయుగుండం బాధ లేదు, అటవీ జంతువుల బాధ లేదు. అంత మొండి పంట ఇది. ఇంకొక ప్లస్ పాయింట్ ఏమంటే .. ఒకసారి ఈ చెట్టును పెడితే, 27 నుంచి 30 సంవత్సరాల వరకు పంట వస్తుంది. మళ్లీ పెట్టవలసిన అవసరం లేదు. చెట్టు పెరిగిన తర్వాత దాని కొమ్మలు రెమ్మలు విస్తరించి సూర్యరశ్మి కూడా భూమి మీద పడదు. అంత దట్టంగా ఉంటుంది చెట్టు. దాని మూలంగా ఆ ప్రాంతంలో వర్షపాతం పెరగడానికి దోహదపడుతుంది. ఇది బహుళార్థ ప్రయోజనాలు కలిగిన పంట కాబట్టి, గౌరవ ముఖ్యమంత్రిగారు మాకిచ్చిన ఆదేశాల ప్రకారం, సహచర మంత్రుల సహకారంతో ఈ పంట విస్తీర్ణాన్ని పెంచుతాం, ఈ పంటను వేయడానికి ఎక్కువ మంది రైతులను ప్రోత్సహిస్తావుని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

**టి.ఎస్.ఎస్.డి.సి. ద్వారా విత్తనాల సరఫరా**

ప్రశ్న నెం. 2310 (10)

శ్రీ కర్నె ప్రభాకర్, ఎంఎల్‌సి.:- గౌరవనీయులైన వ్యవసాయ శాఖామంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

(అ) తెలంగాణ రాష్ట్రంలో ఉత్పత్తి చేస్తున్న విత్తనాలను కొన్ని ప్రైవేటు విత్తన కంపెనీలు పొరుగు రాష్ట్రాలకు సరఫరా చేసి, లాభాలను ఆర్జిస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి;

(ఇ) తెలంగాణ రాష్ట్ర విత్తన అభివృద్ధి సంస్థ ద్వారా పొరుగు రాష్ట్రాలకు విత్తనాలను సరఫరా చేసే ప్రతిపాదన ఏదైనా ఉందా?

వ్యవసాయ, సహకార, ఉద్యానవన, పట్టుపరిశ్రమ, విత్తన కార్పోరేషన్ శాఖా మంత్రి (శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి):-(అ) అవునండీ.

(ఆ) హైబ్రిడ్ సజ్జలు, హైబ్రిడ్ జొన్నలు, జొన్న పశుగ్రాసం, వరి, హైబ్రిడ్ వరి, హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలను రాష్ట్రంలో ఉత్పత్తి చేయడమువుతున్నది. రాష్ట్ర అవసరాలు తీరిన తరువాత, మిగిలిన విత్తనాలను పొరుగు రాష్ట్రాలకు సరఫరా చేయడమువుతున్నది.

(ఇ) అవునండీ.

**శ్రీ కర్నె ప్రభాకర్:-** అధ్యక్షా, హైబ్రిడ్ సజ్జలు, హైబ్రిడ్ జొన్నలు, హైబ్రిడ్ వరి వంటి హైబ్రిడ్ విత్తనాలను ఉత్పత్తి చేసి రాష్ట్ర రైతాంగానికి ఇవ్వాలనే మంచి ఆలోచనతో, వ్యవసాయ రంగంలో రాష్ట్రం ముందుండాలనే సంకల్పంతో మంత్రిగారు నిరంతరం కృషిచేస్తున్నారు. ముఖ్యమంత్రిగారి సహకారంతో ఈ రాష్ట్రం వ్యవసాయ రంగంలో చాలా ముందుకు పోతోంది. చాలా సంతోషం. దీంతోబాటు హైబ్రిడ్ ప్రత్తికి కూడా ఏదైనా అవకాశం ఉందా? తెలియజేయాలని మంత్రిగారిని కోరుతున్నాను.

గతంలో ఎక్కడైనా రైతు ఇబ్బంది పడ్డాడంటే, రైతుకు పంట నష్టం వచ్చిందంటే అది సహజంగా కల్తీ విత్తనాల వల్లే జరుగుతుండేది. అయితే అదృష్టవశాత్తు, నకిలీ విత్తనాలు లేని సమాజాన్ని నిర్మించాలనే ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం చర్యలు తీసుకున్నది, చాలా సంతోషం. ఇక్కడ ఉత్పత్తి అయిన విత్తనాలలో – మన రాష్ట్ర అవసరాలు తీరిన తర్వాత మిగిలినవి మాత్రమే పొరుగు రాష్ట్రాలకు సరఫరా అవుతున్నాయని మంత్రిగారు చెబుతున్నారు. ప్రధానంగా నేను చెప్పదలుచుకున్నదేమంటే – రాష్ట్రప్రభుత్వ ఆధ్వర్యంలోని విత్తనాభివృద్ధి సంస్థ ద్వారానే ఈ కార్యకలాపాలన్నీ జరిగితే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుంది. కేవలం ప్రైవేటు కంపెనీలు మాత్రమే విత్తనాలు ఉప్పత్తి చేస్తే

రాష్ట్రానికి రెండు విధాలుగా నష్టం వచ్చే అవకాశం ఉంది. ఒకటి – ఆదాయం తగ్గిపోతుంది. రెండు –గుంటూరు పత్తి, గుంటూరు మొక్కజొన్న అని మనం గతంలో వింటుండేది. అవి ఎంత నాణ్యంగా ఉండేవో మనకి తెలుసు. అలాగే తెలంగాణ ప్రత్తి, తెలంగాణ మొక్కజొన్న అని చెబుతూ ఈ ప్రైవేటు కంపెనీల వాళ్లు తప్పు చేస్తూ నాణ్యత లేని విత్తనాలను/ కల్తీ విత్తనాలను ప్రక్క రాష్ట్రాలకు పంపిణీ చేస్తే మనకు ఇబ్బంది కలుగుతుంది. కాబట్టి దానికి సంబంధించి ఏదైనా రెగ్యులేటరీ/మానీటరింగ్ వ్యవస్థను తయారు చేశారా? రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటు చేస్తే తెలంగాణ రాష్ట్రానికి చెడ్డ పేరు రాకుండా ఉంటుంది. కాబట్టి అటువంటి వ్యవస్థను ఏర్పాటు చేసే అవకాశం ఉందా? దయచేసి మంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

**శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి:–** అధ్యక్షా, విత్తనాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రంలో అనుకూలమైన వాతావరణం, అనుకూలమైన భూమి ఉంది. ఇక్కడ నాలుగు వందల ప్రైవేటు విత్తన ఫ్యాక్టరీలు పని చేస్తున్నాయి. ప్రైవేటు వాళ్లే గాకుండా ప్రభుత్వపరంగా ప్రభుత్వరంగ సంస్థలను ప్రోత్సహించి తద్వారా రైతులకు నాణ్యతతో కూడిన విత్తనాలను సరఫరా చేయాలని, రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తయారు చేయాలనే సంకల్పం ఏదైతే ఉందో దాన్ని పూర్తి చేసే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. ప్రభుత్వరంగ సంస్థ అయిన సీడ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను ఎంకరేజ్ చేస్తున్నాం. రాష్ట్రంలో పన్నెండు చోట్ల సీడ్ ప్రాసెస్ యూనిట్ కమ్ గోడౌన్స్ ఉన్నాయి. ఈ పన్నెండు యూనిట్లకు 5.19 లక్షల క్వింటాళ్ల విత్తనాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం ఉంది. కొత్తగా మరొక మూడు, నాలుగు చోట్ల 1.05 లక్షల క్వింటాళ్ల సామర్థ్యం గల ప్రాసెస్ యూనిట్లు నిర్మాణంలో ఉన్నాయి. అన్నీ కలిపి 6.24లక్షల క్వింటాళ్ల విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నాం. రైతులకు ఫౌండేషన్ సీడ్ ఇవ్వడం, వారి ద్వారా ఉత్పత్తి అయిన సర్టిఫైడ్ సీడ్‌ను కొనుగోలు చేసి ప్రాసెస్ చేయడం, ప్రాసెస్ చేసిన విత్తనాలను రైతులకు ఇవ్వడం ఈ తెలంగాణ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచీ జరుగుతోంది. అంతకు ముందు సీడ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌ను పట్టించుకున్న పరిస్థితి లేదు. ఇప్పుడు సీడ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్ ఛైర్మన్‌గా అనుభవజ్ఞులైన కొండబాల కోటేశ్వరరావుగారు వచ్చారు. వారు వచ్చిన తర్వాత మూడు, నాలుగు మీటింగులు పెట్టుకున్నాం. ఆ సంస్థను బలోపేతం చేసి, ఆ సంస్థ ద్వారా క్వాలిటీ సీడ్‌ను మొత్తం రైతాంగానికి ఇవ్వడానికి ప్రోత్సహిస్తున్నాం. అందులో భాగంగా ఈ యూనిట్లన్నీ పని చేస్తున్నాయి.

గౌరవ సభ్యులు కోరినట్లుగా నకిలీ విత్తనాల సరఫరాను అరికట్టడానికి టాస్క్‌ఫోర్స్ వేశాం. ఎక్కడా కూడా రాజీ పడకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నాం. బాధ్యులైన వారి మీద పి.డి. యాక్ట్ క్రింద కేసులు పెట్టి అరెస్టు చేయడం, లైసెన్సులు రద్దు చేయడం వంటి చర్యలు తీసుకుంటున్నాం. దాని వల్ల కొంత కంట్రోల్ అయింది. ఈ సందర్భంగా రైతులకు నేను రెండు విజ్ఞప్తులు చేస్తున్నాను. యాసంగిలో మీరు ఏ పంట వేసినా సబ్సిడీ మీద విత్తనాలు ఇవ్వడానికి మేము సిద్ధంగా ఉన్నాం. మీరు ఏ పంట వేసినా మార్చి 31 లోపల హార్వెస్టింగ్ పూర్తయ్యేలా ప్లాన్ చేసుకోండి. ఎందుకంటే తెలంగాణాలో ఏప్రిల్, మే మాసాలలో వడగండ్లు పడే ప్రమాదం ఉంది కాబట్టి హార్వెస్టింగ్ మే 31 కంటె ముందే పూర్తి అయ్యేలా చూసుకోండి. వరి పంట వేసుకుంటారా, మొక్కజొన్న వేసుకుంటారా, సోయాబీన్ వేసుకుంటారా, కందులు వేసుకుంటారా మీ ఇష్టం, ఏ పంట వేసుకున్నా దానికి సరిపడ విత్తనాలు మాదగ్గర రెడీగా ఉన్నాయి. సహకార సంస్థల ద్వారా వాటిని ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాం. దయచేసి వరికి సంబంధించి నారువమళ్లు పోసుకోవడంలో ఆలస్యం చేసుకోకండి. నవంబర్ 10 నుంచి నారుమళ్లు పోసుకోండి, డిసెంబర్ 15 లోపల నారుమళ్లు అయిపోవాలి. డిసెంబర్ ఆఖరికి నాట్లు అయిపోవాలి. మార్చి 31 కి హార్వెస్టింగ్ అయిపోవాలి. ఇది మన చేతుల్లో ఉంది. కానీ వడగండ్ల వానను ఆపే శక్తి మన చేతుల్లో లేదు. కాబట్టి ముందస్తుగా సోయింగ్ చేసుకోవడానికి రైతులు ముందుకు రావాలని కోరుతున్నాను.

పెద్దలు ప్రభాకర్‌గారు చెప్పినట్లుగా ప్రభుత్వరంగ సంస్థ అయిన హాకా ఉంది. అలాగే సీడ్ విలేజ్ ప్రోగ్రాము ఉంది. ఈ సీడ్ విలేజ్ ప్రోగ్రాములో ఈ సంవత్సరం ఖరీఫ్‌లో

20వేల హెక్టార్లలో 48975 మంది రైతులకు ఫౌండేషన్ సీడ్ ఇచ్చి, వారి ద్వారా సర్టిఫైడ్ సీడ్‌ను ప్రొడ్యూస్ చేస్తున్నాం. ఆ కార్యక్రమం కొనసాగుతోంది. సీడ్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా సీడ్ ప్రొడక్షన్ కార్యక్రమం చేస్తున్నాం. సీడ్ డెవలప్‌మెంటు కార్పోరేషన్‌ను ఎంకరేజ్ చేస్తున్నాం. రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా తయారు చేసే సంకల్పంతో, ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం ముందుకు వెళుతున్నామని తమరి ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## II. సభా కార్యక్రమం

### ప్రత్యేక ప్రస్తావన

**శ్రీ పాతూరి సుధాకర్ రెడ్డి:–** అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్నత విద్యా ప్రమాణాలు పెంచడానికి ఉన్నత విద్యా సంస్థలైన యూనివర్శిటీలు, డిగ్రీ కళాశాలలు, జూనియర్ కళాశాలలను మనం నిర్వహిస్తున్నాం. ప్రభుత్వ డిగ్రీ మరియు జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న రెగ్యులర్ అధ్యాపకులకు 43శాతం ఫిట్‌మెంటుతో కొత్త పే స్కేల్స్ అమలు చేశాం. దాని ద్వారా మనం వేతనాలు సరిగ్గా పెంచామనే భావన అధ్యాపకుల్లో కూడా ఉంది. వీళ్ల మాదిరిగానే కొంత మంది కాంట్రాక్ట్ అధ్యాపకులు కూడా ఈ ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్నారు. వాళ్లను రెగ్యులరైజ్ చేయాలనే సంకల్పం ప్రభుత్వానికి ఉన్నప్పటికీ కూడా కోర్టు అభ్యంతరాల వల్ల కొంత ఇబ్బంది ఏర్పడింది. అయినప్పటికీ కూడా ' న భూతో న భవిష్యత్ ' అన్నట్లుగా వాళ్ల జీతభత్యాలు సెంట్ పర్సంట్ పెంచిన ఉదంతం ఉంది. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పని చేసే కాంట్రాక్ట్ అధ్యాపకుల వేతనం నెలకు రూ. 17,000/- ఉంటే దాన్ని రూ.34,000/- పెంచాం. అదే విధంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేసే అధ్యాపకులకు నెలకు రూ.19,000/- ఉన్న మొత్తాన్ని సుమారు రూ.40,000/- వరకు పెంచి ఈరోజు చెల్లిస్తున్న పరిస్థితులున్నాయి. రెగ్యులర్ అధ్యాపకులు, కాంట్రాక్ట్ అధ్యాపకులే గాకుండా రెగ్యులర్ పోస్టుల్లో కొంత మంది గెస్ట్ లెక్చరర్స్ కూడా ఈ ప్రభుత్వ కళాశాలల్లో పని చేస్తున్నారు. జూనియర్ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్స్‌కి గంటకు రూ.100/- చొప్పున పేమెంటు జరుగుతోంది. డిగ్రీ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్స్‌కి కూడా అదే విధంగా పేమెంటు ఉంది. అయితే ప్రభుత్వం జూనియర్ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్స్‌కి ఇచ్చే రూ.100/- ను రూ.300/-లకు పెంచింది. కానీ డిగ్రీ కళాశాలల్లో పని చేస్తున్న గెస్ట్ లెక్చరర్స్‌కి మాత్రం అదే రూ.100/- పేమెంటు కొనసాగిస్తుండం వల్ల వాళ్లు కొంత అసంతృప్తితో ఉన్నారు. కాబట్టి తమరి ద్వారా మంత్రిగారికి విజ్ఞప్తి చేస్తున్నాను. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పని చేసే గెస్ట్ లెక్చరర్స్‌కి కూడా గంటకు రూ.300/- చొప్పున పేమెంటు జరిగేలా చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను.

(ప్రత్యేక ప్రస్తావనను అందజేయడం జరిగింది.)

**MR. CHAIRMAN:** All Papers are deemed to have been laid on the table of the House.

## III. PAPERS LAID ON THE TABLE:

1. A copy of the Telangana Value Added Tax (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.2 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

2. A copy of the Telangana Prevention of Dangerous Activities of Bootleggers, Dacoits, Drug-Offenders, Goondas, Immoral Traffic Offenders and Land-Grabbers (Amendment) Ordinance, 2017

(Telangana Ordinance No.3 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

3. A copy of the Telangana Rights in Land and Pattadar Pass Books (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.1 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

4. A copy of the Telangana State Gaming (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.4 of 2017), as required under Article 213 (2) of the Constitution of India along with ERRATA to the said Ordinance vide Memorandum No.954/TLSP /2017-1, dated:19-6-2017 published in Extraordinary Gazette No.5, dated:19.6.2017.

5. A copy of the Telangana Excise (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.5 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

6. A copy of the Telangana Gaming (Second Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.6 of 2017), as required under Article 213(2) of the Constitution of India.

7. A copy of the Telangana Road Development Corporation (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.7 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

8. A copy of the Telangana Shops and Establishments (Amendment) Ordinance, 2017 (Telangana Ordinance No.8 of 2017), as required under Article 213 (2) of the Constitution of India.

9. A copy of the Notification issued in G.O.Ms.No.120, Revenue (JA & LA) Department, Dt. 30.6.2017 published in Extraordinary Gazette Notification No.23-A, Dt. 30.6.2017, as required under Section 111 of Right to Fair Compensation and Transparency in Land Acquisition, Rehabilitation and Resettlement Act, 2013 (Central Act No.30 of 2013).

10. A copy of the 16th Annual Report of Northern Power Distribution Company of Telangana Limited (TSNPDCL) for the year 2015-2016, as required under Section 395 of the Companies Act, 2013.

11. A copy of the 1st Annual Report of Telangana State Technology Services Limited for the year 2015-2016, as required under Section 395 of the Companies Act, 2013.

12. A copy of G.O.Ms.No.59, dated: 5.8.2017, Panchayat Raj & Rural Development (Pts.II) Department published in Extraordinary Gazette Notification No.60-A, dated: 5.8.2017, as required under Sub-section (4) of Section 268 of the Telangana State Panchayat Raj Act, 1994.

## IV. PAPER PLACED ON THE TABLE

A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 26th October, 2017

## V. సభా కార్యక్రమం

## వాయిదా తీర్మానం

శ్రీ మహమ్మద్ అలీ షబ్బీర్ మరియు ఇతరులు ... శాసనసభలో ముఖ్యమంత్రిగారు ప్రకటించిన పంట రుణాల వడ్డీ మాఫీ, పంటలకు కనీస మద్దతు ధర మరియు కేంద్ర ప్రభుత్వ రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన నిధి క్రింద ఇచ్చిన ఇన్‌పుట్ సబ్సిడీ, పంట బీమాను వాడుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైనందున మరియు రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నందు వల్ల సభను వాయిదా వేసి ఈ అంశాలపై చర్చించాలని ఇచ్చిన వాయిదా ప్రతిపాదనను తిరస్కరించడమైంది.

అక్టోబర్ 30, 2017, సోమవారం ఉదయం 10.00 గంటలకు తిరిగి సమావేశమయ్యేందుకు సభను వాయిదా వేయడమైంది.

(Then the House is adjourned at 11.31 A.M. to meet again at 10.00 A.M. on 30th October, 2017.)

☺☺☺

**“Published under Rule 316 of the Rules of Procedure and Conduct of Business in the Telangana Legislative Council and Printed at the Assembly Press, Public Gardens, Hyderabad.”**